APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

బిఆర్ఎస్ మహాధర్నాలో ఎంపీ రవిచంద్ర

2లో

విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిరాటంకంగా వెలువడుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణవ్యాప్తంగా విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

- ఎడిటర్, నీలగిరివార్త.

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 26-11-2024 | సంపుటి : 15 | సంచిక : 140 | పేజీలు : 12 | వెల : 5/-

కొత్తగా పలుగురు!

- రేవంత్ మంత్రివర్గ కూర్పు ఢిల్లీలో ఖరారు
- పలువురు మంత్రుల శాఖల మార్పు!
- ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్
- రాహుల్‌తో రేవంత్ రెడ్డి ప్రత్యేక సమావేశం
- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి చోటు

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధం అవుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతోంది. దీంతో, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నెల 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ జరగనుంది. అదే రోజు నుంచి అసెంబ్లీ సమావే శాల నిర్వహణకు నిర్ణయించారు. కొత్త నిర్ణయాల ప్రకటనకు సిద్ధం అవుతున్నారు. దీంతో, ఏడాది పాలన పూర్తికి ముందే మంత్రివర్గ విస్తరణ కు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. ఈ రోజు ఢిల్లీ వెళ్తున్న సీఎం రేవంత్ పార్టీ ముఖ్యులతో సమావేశం కానున్నారు. ఢిల్లీ పర్యటనలో రేవంత్ తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయింది. చాలా రోజులుగా ముఖ్యమంత్రి రేవంత్ తన కేబినెట్ లో ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తవుతున్న వేళ ఇక విస్తరణ పూర్తి చేసేందుకు పార్టీ నాయకత్వం అనుమతి ఇచ్చింది. ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీ వెళ్తు న్నారు. ప్రజాపాలన విజయోత్స వాల గురించి వివరించి పార్టీ ముఖ్య నేతలను ఈ ఉత్సవాలకు ఆహ్వానించనున్నారు. రాహుల్‌తో రేవంత్ రెడ్డి భేటీ రాహుల్ గాంధీతో రేవంత్ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల

మిగతా 2వ పేజీలో...

అదానీ డబ్బు అసలే వద్దు!

- నిధులు నిరాకరిస్తున్నట్లు ప్రకటన
- సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు
- అదానీ నుంచి ఒక్క రూపాయి తీసుకోలేదు
- ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంపై సీఎం స్పందన
- కొంత మంది ఢిల్లీ పర్యటనపై హర్రాస్ పాట.
- ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా!
- ఎయిర్‌పోర్ట్ అండ్ మెట్రో రైల్ విషయం కేంద్రం వద్ద పెండింగ్!

2లో

రేవంత్‌ను ఉరికించి కొడుదురు!

మానుకోటలో మాజీ మంత్రి కేటీఆర్ మాస్ వార్నింగ్

- కాంగ్రెస్ సర్కారుకు బుద్ధి చెప్పేందుకు తమ సైన్యం రెడీ
- తెలంగాణ ఉద్యమాన్ని మానుకోట ఘటన మలుపు
- మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా
- కేసీఆర్ మా పులి త్వరలోనే బయటకు వస్తారు : సత్యవతి

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటివేళ్ల తో పెకిలించే వరకూ తాము పోరాడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.ఫార్మా విలేజీ కోసం 3వేల ఎకరాలు సేకరిస్తామంటే లగచర్ల రైతులు నిర-సనకుదిగారని చెప్పారు. 9నెలలుగా వారు నిరసన చేస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు పట్టించుకోవ డం లేదని ప్రశ్నించారు.

తెలంగాణ ఉద్యమాన్ని మానుకోట ఘటన మలుపు

తెలంగాణ ఉద్యమాన్ని మానుకోట ఘటన మలుపు తిప్పిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. కొత్త నియంత సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేం దుకు మానుకోట గడ్డ సిద్ధమైందని హెచ్చరిం చారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే నిరస నలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటివేళ్ల తో పెకిలించే వరకూ తాము పోరాడతామని అన్నారు. రేవంత్ అల్లుడికి

ఫార్మా కంపెనీ అప్పగించేందుకే రైతుల భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు.

తమ సైన్యం రెడీ!

ప్రజల కోసం లబ్ధి చేకూర్చే పనులు చేయకుండా కుటుంబానికి లాభం చేసేందుకే రేవంత్ పనిచేస-్తున్నారని విమర్శించారు. లగచర్లకు అధికారులు పోతే దాడి చేశారని రేవంత్ రెడ్డి పోతే ఉరికించి కొట్టే వారని హెచ్చరించారు. ఫార్మా విలేజ్ కోసం 3వేల ఎకరాలు సేకరిస్తామంటే లగచర్ల రైతులు నిరసనకు దిగారని చెప్పారు. 9నెలలుగా వారు నిరసన చేస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మహారాష్ట్రలో రేవంత్ రెడ్డిని తన్ని తరిమారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు రాళ్లతో కొడతామంటే

మిగతా 2వ పేజీలో...

లగచర్ల ఘటనలో ఊహించని షాకింగ్!

- జైల్లో రైతులను కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్
- మానవ హక్కుల కమీషన్‌కు రైతుల ఫిర్యాదు
- ఫార్మా విలేజ్ వ్యతిరేకిస్తున్న రైతుల నుండి వివరాలు సేకరణ
- కలెక్టర్‌తో పాటు అధికారులపై రైతుల దాడి, రేవంత్ ఆగ్రహం

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : వికారాబాద్ జిల్లా లగచర్లలో భూసేకరణ నిమిత్తం వెళ్లిన కలెక్టర్ తో పాటు అధికారులపైన రైతులు దాడి చేసిన ఘటన ఆ తర్వాత చోటు చేసుకున్న అరెస్టుల నేపథ్యం లో తాజాగా కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో పలువురు రైతులను పోలీసులు అరెస్ట్ చేశ-ారు. ప్రస్తుతం వారంతా సంగారెడ్డి జైల్లో రిమాండ్ ఖైదీలు ఉన్నారు.

జైల్లో రైతులను కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ బృందం

ఇక తాజాగా వీరిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ బృందం కలిసింది ఎనిమిదిమంది సభ్యుల తో కూడిన ఈ బృందం సంగారెడ్డి జైలుకు వెళ్లి రైతులను కలిసి మాట్లాడింది. నిన్న ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు చేరుకున్న ఎనిమిది మంది సభ్యులతో కూడిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ సంగారెడ్డి జైలులో నిందితుడు సురేష్ తో సహా 19మందిని కలిసి లగచర్లలో అసలేం జరిగింది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.



మానవ హక్కుల కమీషన్‌కు రైతుల ఫిర్యాదు

రైతుల అరెస్టు సమయంలో మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని పలువురు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ను ఆశ్రయించారు. అమాయకులను కుట్రపూరితంగా అరెస్టు చేశారని హ్యూమన్ రైట్స్ కమిషన్ కు ఫిర్యాదు చేశారు. పోలీసులు గిరిజనుల పట్ల, ఆడవారి పట్ల అసభ్యంగా ప్రవర్తించారని, అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి తమ వారిని అరెస్టు చేశారని పలువురు బాధితులు జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేశారు.

రైతుల నుండి వివరాల సేకరణ

తాజాగా 8 మంది సభ్యుల బృందం ఈ ఘటనపై విచారణకు రంగంలోకి దిగింది.ఇందులో భాగంగా సంగారెడ్డి జైలుకు వెళ్లి జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న వారిని కలిసి వారి నుండి

మిగతా 2వ పేజీలో...

తీర్పు రిజర్వ్!

- పట్నం నరేందర్‌రెడ్డి పిటిషన్‌పై ముగిసిన వాదనలు
- రాజకీయ కక్షతోనే కేసులు నమోదు
- పట్నం సతీమణి కోర్టులో అఫిడవిట్
- సంచలనం సృష్టించిన లగచర్ల సంఘటన

2లో

'సీతారామ' టెండర్ల ప్రక్రియ వేగవంతం చేయాలి

- ప్రాజెక్ట్‌లలో పూడికతీత సత్వరమే ప్రారంభించాలి
- యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ చేపట్టాలి
- ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్ట్‌ల నిర్మాణాలపై దృష్టి సారించాలి
- మోదీకుంటవాగు, చిన్న కాళేశ్వరంప్రాజెక్ట్‌ల భూసేకరణపై ఆర్అండ్ఆర్ కమిషనర్‌తో చర్చించండి
- 27న సింగూరుపై సమీక్ష
- డిసెంబర్ మొదటి వారంలో నల్లగొండకు ముఖ్యమంత్రి
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్

నీలగిరివార్త - హైదరాబాద్ : సీతారామ ప్రాజెక్ట్ టెండర్ల ప్రక్రియను వేగ వంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారు దల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపా-రుదల శాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు అంకురార్పణ చుట్టిందని ఇందులో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సోమవారం మధ్యాహ్నం బంజారాహిల్స్ నుండి నీటిపారుదల శాఖాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర నీటిపారుదల

మిగతా 2వ పేజీలో...

గాంధీభవన్ ఎదుట విద్యార్థి విభాగం ధర్నా!

- ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడి నియామకం పట్ల నిరసన
- ఆంధ్రకు చెందిన వెంకటస్వామిని అధ్యక్షుడిగా తొలగించాలి
- తెలంగాణ హక్కు తెలంగాణ యువతకే దక్కాలని ఆందోళన
- రేపు జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి తెలంగాణ పర్యటన

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : ఆంధ్ర కు చెందిన వెంకటస్వామిని తెలంగాణ ఎన్ఎస్‌యూఐఅధ్యక్షుడి ని మార్చాలని గాంధీభవన్ ముందు కాంగ్రెస్ విద్యార్థి విభాగం నాయకులు ధర్నాకు దిగారు. గత ఆగస్ట్ నెలలో కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడి గాయడవల్లివెంకటస్వామి ని ఏఐసీసీ నియమించింది. అయితే ఈ నియామకాన్ని కొందరు విద్యార్థి విభాగం నాయకులు వ్యతిరేకిస్తున్న పరిస్థితి నెలకొంది. వెంకటస్వామి ఆంధ్ర కు చెందిన వ్యక్తి అని, తెలంగాణ విభాగం పదవులు తెలంగాణ వాళ్లకే దక్కాలని ఆరోపిస్తూ గతంలో నిరసనలు

మిగతా 2వ పేజీలో...

విద్యార్థిని మృతికి ప్రభుత్వానిదే బాధ్యత

- బాలిక మృతి పట్ల మాజీ మంత్రి హరీశ్‌రావు దిగ్భ్రాంతి
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విద్యార్థులకు ఇబ్బందులని మండిపాటు

నీలగిరివార్త - హైదరాబాద్ : ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ పా-ఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన శైలజ సోమవారం నిమ్స్‌లో మృతి చెందింది. 20రోజులుగా చికిత్సపొందుతున్న బాలిక ప్రాణాలు వదిలింది. బాలిక మరణం పట్ల విద్యార్థిలోకం ద్రిగ్భ్రాంతికి లోనయింది. మాజీమంత్రి హరీశ్‌రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం

మిగతా 2వ పేజీలో...



తీర్పు రిజర్వ్!

- పట్నం నరేందర్‌రెడ్డి పిటిషన్‌పై ముగిసిన వాదనలు
- రాజకీయ కక్షతోనే కేసులు నమోదు
- పట్నం సతీమణి కోర్టులో అఫిడవిట్
- సంచలనం సృష్టించిన లగచర్ల సంఘటన

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : తీవ్ర సంచలనం సృష్టించిన వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటన అంశంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై తీర్పును సోమవారం తెలంగాణ హైకోర్టు రిజర్వు చేసింది. లగచర్ల దాడి ఘటనలో బోంరాస్ పేట పోలీసులు 3 ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని సవాలు చేస్తూ పట్నం నరేందర్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోలీసుల తీరుపై పట్నం నరేందర్ రెడ్డి తరపున ఆయన భార్య అఫిడవిట్ దాఖలు చేశారు. రాజకీయ కక్షలతోనే ఈ కేసులు నమోదు చేశారని ఒక దాని తర్వాత మరొకటిగా కేసులు పెట్టి పిటిషనర్ ను జైలు నుంచి బయటకు రాకుండా చేయాలనే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఒకే నేరం పై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయరాదంటూ గతంలో కోర్టులు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగాపిటిషనర్ ప్రస్తావించారు ఈ పిటిషన్ పై ఇవాళ న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఒకే ఘటనపై వేర్వేరు కేసులు పెట్టవద్దని సుప్రీంకోర్టు తీర్పును పిటిషనర్ ప్రస్తావించగా దాడి ఆధారంగానే పోలీసులు వేర్వేరు కేసులు నమోదు చేశారని, కేసుల వివరాలను ఏఏజీ రజనీకాంత్ కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు ముగియడం తో న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.

అదానీ డబ్బు అసలే వద్దు!

- నిధులు నిరాకరిస్తున్నట్లు ప్రకటన
- సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు
- అదానీ నుంచి ఒక్క రూపాయి తీసుకోలేదు
- ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంపై సీఎం స్పందన
- కొంత మంది ఢిల్లీ పర్యటనపై హర్రాస్ పాట.ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా!
- ఎయిర్‌పోర్ట్ అండ్ మెట్రో రైల్ విషయం కేంద్రం వద్ద పెండింగ్!



బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : అమెరికాలో అదానీపై అవినీతి కేసు నమోదు కావడం దేశ రాజకీయాల్లో దుమారం రేపుతోంది. అదానీపై కేసుతో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీపై పలు విమర్శలు సంధిస్తోంది. కాంగ్రెస్ హైకమాండ్‌కు తెలీకుండానే అదానీతో ఒప్పందాలు జరిగాయా? అంటూ ప్రశ్నిస్తోంది.అదానీ వ్యవహారంపై తెలంగాణప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఈ మేరకు సోమవారం ప్రెస్‌మీట్ నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయన్నారు.

స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం

విరాళాలు సేకరించామని చాలా మంది విరాళాలు ఇచ్చారని సీఎం తెలిపారు.అందులో భాగంగానే రూ.100 కోట్లు అదానీ ఇస్తామని అన్నారని తెలిపారు. అదానీ నుంచి నిధులు నిరాకరిస్తున్నట్లు తెలిపారు. అదానీ డబ్బు తెలంగాణకు వద్దని రూ.100 కోట్లు నిరాకరిస్తూ అదానీకి లేఖ రాశామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. స్కిల్ ఇండియా యూనివర్సిటీ కోసం ఏ సంస్థ నుంచి కూడా తెలంగాణ ప్రభుత్వం ఒక్క రూపాయి తీసుకోలేదని అందులో అదానీ నుంచి కూడా ఒక్క రూపాయి తీసుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు.అదానీపై కేసు గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అదానీ వివాదంతో తెలంగాణకు సంబంధం లేదని తెలిపారు.

ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా!

కొంత మంది ఢిల్లీ పర్యటన పై హర్రస్ పాట పాడుతున్నారని తాను ఎన్ని సార్లైనా ఢిల్లీకి వెళుతానంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. లాలూచి పనుల కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదన్నారు. ప్రస్తుతం తన ఢిల్లీ పర్యటన ఓం బిర్లా కూతురు వివాహం కోసం వెళ్తున్నానని సీఎం రేవంత్ తెలిపారు. ఎన్ని సార్లైనా ఢిల్లీకి వెళుతానని రావాల్సిన నిధులు రాబట్టుకుంటామంటూ పేర్కొన్నారు. మీ కడుపు మంట, దుఃఖం తమకు తెలుసంటూ కౌంటర్ ఇచ్చారు. ఎయిర్ పోర్ట్ అండ్ మెట్రో రైల్ విషయంలో కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని ఆయా మంత్రులను కలుస్తానన్నారు. అలాగే తెలంగాణ ఎంపీలతో కూడా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ కూడా అదానీతో చేసుకున్న ఒప్పందాలు చాలా ఉన్నాయని కాంట్రాక్టులు, భూములు ఇచ్చింది వాళ్లేనంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం 2వేల 29 కోట్లు లంచాలు ఇచ్చారనే అభియోగంపై గౌతం అదానీ సహా ఏడుగురిపైన్యూయార్క్ లో కేసు ఫైలయింది. అదానీ గ్రూప్‌తో ఒప్పందాలు ముడుపుల వ్యవహారం ఇప్పుడు ఏపీ, తెలంగాణలో రాజకీయ తుఫాన్‌గా మారింది. రెండు రాష్ట్రాలను కుదిపేస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వివరణ ఇచ్చారు.



బిఆర్ఎస్ మహాధర్నాలో ఎంపీ రవిచంద్ర

వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్,రెడ్యానాయక్, జగదీష్ రెడ్డి,అసెంబ్లీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ ఎంపీలు మాలోతు కవిత,బాల్క సుమన్ తదితరులతో కలిసి మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న చౌరస్తాలో మహాధర్నాకు హాజరయ్యారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం లగచర్లలో ఫార్మా కంపెనీల ఏర్పాటు పేరుతో పేద దళిత, గిరిజన రైతుల భూముల్ని బలవంతంగా స్వాధీనం చేసుకుంటూ అమానుషంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఈ మహాధర్నా నిర్వహించింది.ఈ మహాధర్నాకు గిరిజనులు, రైతులు, మహిళలు, యువత, బీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి ప్రభుత్వ దమననీతికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలివ్వడంతో మహబూబాబాద్ దద్దరిల్లింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి,పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఐపీఎస్ మాజీ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

'సీతారామ' టెండర్ల ప్రక్రియ వేగవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి..

శాఖా సలహాదారుపు ఆదిత్యా దాస్ నాథ్, ఇ. ఎన్.సి జెనరల్ అనిల్ కుమార్,ఇ. ఎన్.సి ఓ యం.నాగేందర్ రావు లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చీఫ్ ఇంజినీర్లు ఇతర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న ప్రాధాన్యాత క్రమంలో ఉన్న ప్రాజెక్ట్ లకు పాలనా పరమైన అనుమతులు సత్వరమే తీసుకోవలన్నారు మోదీకుంట వాగు ప్రాజెక్ట్ కు అయ్యే అంచనాలతో పాటు చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కు అవసరమైన భూసేకరణ పురోగతి పై ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ లకు సంబంధించిన భూసేకరణ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతి తో ప్రత్యేక ఐ ఏ ఎస్ అధికారిని నియమించామని ఎప్పటికప్పుడు ఆర్అండ్ఆర్ కమిషనర్ గా నియమితులైన ఐ

ఏ ఎస్ అధికారి వినయ్ కృష్ణారెడ్డి తో సంప్రదింపులు జరిపి భూసేకరణ నిర్వహించాలని ఆయన సూచించారు. అన్నింటికి మించి ఇసుక మెటలు ,మట్టి నిల్వలతో పుడుకు పోయిన ప్రాజెక్ట్ లలో పూడిక తీత పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని,ఈ పనులను వేగవంతం చేసి ప్రాజెక్ట్ లలో నీటి సామర్థ్యం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగూరు ప్రాజెక్ట్ పై నవంబర్ 27 న ప్రత్యేక సమీక్ష సమావేశం ఉంటుందని ఆ సమీక్ష లో రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖామంత్రి దామోదర్ రాజ నరసింహ పాల్గొంటారని అందుకు సంబంధించిన సమగ్ర సమాచారంతో అధికారులు హాజరు కావాలన్నారు. నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్ట్ క స్థితిగతులపై డిసెంబర్ మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారని అందుకు సంబంధించిన పూర్తి స్థాయి నివేదికలు రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

రేవంత్‌ను ఉరికించి కొడుదురు!

మొదటిపేజీ తరువాయి..

భయపడతామనుకున్నారా? అని ప్రశ్నించారు. ఇది కేసీఆర్ తయారు చేసిన సైన్యమని అన్నారు. ఊరూరా రేవంత్ రెడ్డి సర్కారుకు బుద్ధి చెప్పేందుకు రెడీగా తమ సైన్యం ఉందని కేటీఆర్ తెలిపారు.

మహబూబాబాద్‌లో బిఆర్ఎస్ మహాధర్నా

మహబూబాబాద్‌లో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యం లో మహాధర్నా జరిగింది. ఈ ధర్నాలో కేటీఆర్ పాల్గొని రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన, దళితులు, రైతులపై జరుగుతున్న దాడులకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నా చేపట్టింది. బీఆర్ఎస్ ధర్నాకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన అనుమతినిచ్చింది. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్‌కు కొత్తగూడెం (పోచంపల్లి రోడ్), చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, అర్వపల్లి , మరిపెడ బంగ్లా మీదుగా ధర్నాకు కేటీఆర్ చేరుకున్నారు. ధర్నాలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాజ్యసభ్య సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, రెడ్యానాయక్, బానోత్ హరిప్రియ, పెద్ది సుదర్శన్ రెడ్డి, తాటికొండ రాజయ్య, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ బిందు పాల్గొన్నారు. మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట స్థానిక బీఆర్ఎస్ నేతలు ధర్నాకు ఏర్పాట్లు చేశారు. బీఆర్ఎస్ ధర్నా సందర్భంగా భారీగా పోలీసులు మోహరించారు. భారీ కాన్వాయ్‌తో

మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు ర్యాలీ తీశారు. ధర్నాలో మూడువేల పైచిలుకు కార్యకర్తలు పాల్గొన్నారు.

మా పులి త్వరలోనే బయటకు వస్తారు : సత్యవతి

మాజీ సీఎం కేసీఆర్ మా పులి మాపులి పడుకోని ఉందని త్వరలోనే బయటకు వస్తారని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.బీఆర్ఎస్ ధర్నాలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ నేతలకు సమాధానం చెప్పేందుకు కేటీఆర్ చాలని అన్నారు. కేటీఆర్ తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి అని తెలిపారు. లగచర్ల ఘటనలో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని వారికి న్యాయం చేయాలని సత్యవతి రాథోడ్ డిమాండ్ చేశారు.

అనారోగ్యంతో పోలీసు జాగిలం మృత్యువాత

నివాళులర్పించిన ఎస్పీ శబరీష్

నీలగిరివార్త - ములుగు : ములుగు జిల్లాలో పోలీసు శాఖకు తనదైన సేవలు అందించిన పోలీసు జాగిలం స్కాంపర్ అనారోగ్యంతో మృతిచెందింది. జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్, ఇతర అధికారులు జాగిలంకు శాఖాపరమైన గౌరవవందనం అందించి నివాళులర్పించారు. జిల్లాలో పోలీసు శాఖ తరపున సుదీర్ఘ సేవలు అందించిన స్కాంపర్‌కు మోయినాబాద్ ఐఐటిఏలో శిక్షణ ఇచ్చారు. అనంతరం 2018లో ములుగు జిల్లా డాగ్ స్క్వాడ్ బృందంలో చేరి ఆరేళ్లుగా మందుపాతరలు కనిపెట్టడంలో కీలక సేవలు అందించింది. కిడ్నీల సమస్యతో చికిత్స పొందుతూ సోమవారం మరణించినట్లు అధికారులు వెల్లడించారు. జాగిలానికి జిల్లా ఎస్పీతోపాటు అధికారులు జాకారం పీటీసీలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, ఆర్ఐలు సంతోష్, వెంకట్ నారాయణ, తిరుపతిరెడ్డి, ఆర్ఎస్ఐలు, డాగ్ స్క్వాడ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

లగచర్ల ఘటనలో ఊహించని షాకింగ్!

మొదటిపేజీ తరువాయి..

వివరాలను సేకరించింది. ఇది ఇలా ఉంటే లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటును రైతులు అక్కడ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

కలెక్టర్‌పై రైతుల దాడి, రేవంత్ ఆగ్రహం

ఈ క్రమంలోనే ఈనెల 11వ తేదీన అక్కడ భూసేకరణకు సంబంధించి అభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ కలెక్టర్ తో పాటు ఇతర అధికారులపైన రైతులు దాడికి పాల్పడ్డారు. ఆ తర్వాత వీడియో ఫుటేజ్ ఆధారంగా దాడికి పాల్పడిన వారిని గుర్తించిన పోలీసులు పలువురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఇక ఈ దాడి ఘటన పైన కుట్రపూరితంగానే అధికారులపై దాడులకు పాల్పడ్డారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

బీఆర్ఎస్ కుట్రతోనే లగచర్ల ఘటన - కాంగ్రెస్ టార్గెట్

ఈ ఘటనలో ప్రతిపక్షాల కుట్ర ఉందని

పేర్కొన్న ఆయన అధికారులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. దీని వెనుక బీఆర్ఎస్ హస్తం ఉందని బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పాత్రఉందని కాంగ్రెస్ పార్టీమంత్రులు నేతలు టార్గెట్ చేశారు .ఈ క్రమంలో ఈ కేసులో ఏవన్ నిందితుడిగా పట్నం నరేందర్ రెడ్డి ని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు ప్రస్తుతం ఆయన చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న విశయం తెలిసిందే!

విద్యార్థిని మృతికి ప్రభుత్వానిదే బాధ్యత

మొదటిపేజీ తరువాయి..

వల్లే విద్యార్థుల ప్రాణాలు ప్రశ్నార్థకంగా మారాయని ఆగ్రహం చెందారు. బాలిక శైలజ మృతికి తన సంతాపం వెలిబుచ్చారు. విద్యార్థిని మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కలుషిత ఆహారంతో ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని మండిపడ్డారు. ఈ పాపం ప్రభుత్వాన్ని వెంటాడుతుందని పేర్కొన్నారు. 20 రోజులుగా వెంటి లేటర్‌పై చికిత్సపొందుతూ బాలిక ఎంత బాధ అనుభవించి ఉంటుందోనని ఆవేదన వ్యక్తం చేశారు. బాలిక ఆ తల్లిదండ్రులకు గుండెకోతను మిగిల్చిన సీఎం రేవంత్.. వారికి ఏం సమాధానం చెబుతావని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారిందని మండిపడ్డారు. వాంకిడి గురుకులంలో నాణ్యత లేని భోజనం పెట్టడం పాపం కాగా, అస్వస్థతకు గురైన విద్యార్థులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోవడం మరొక పాపమని విమర్శించారు. అడుగడుగునా ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం విద్యార్థిని ప్రాణాల మీదకు తెచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. చివరకు ఆ అమ్మాయి చావును కూడా దాచి పెట్టాలనే ఉద్దేశంతో, దొంగ చాటున మృతదేహాన్ని తరలిస్తుండడం సిగ్గుచేటని మండిపడ్డారు. గిరిజన విద్యార్థినీ కుటుంబానికి బాధ్యత వహించి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గాంధీభవన్ ఎదుట విద్యార్థి విభాగం ధర్నా!

మొదటిపేజీ తరువాయి..

కూడా వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే రేపు ఎన్ఎస్ యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి తెలంగాణ పర్యటన ఉండటం తో మరోసారి ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్ఎస్‌యూఐ లోని ఓ వర్గం వారు రాష్ట్ర అధ్యక్షుడిని మార్చాలని కాంగ్రెస్ కార్యాలయం అయిన గాంధీ భవన్ ఎదుట నిరసన చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ హక్కు తెలంగాణ యువతకే అని, తెలంగాణ భవిష్యత్.. తెలంగాణ చేతుల్లోనే" అని, "తెలంగాణకు తెలంగాణ నాయకత్వం.. ఉద్యమ స్ఫూర్తికి నిజమైన గౌరవం" అని ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. దీనిపై ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిని వెంటనే మార్చి, తెలంగాణ వ్యక్తిని నియమించాలని ఆందోళన కారులు డిమాండ్ చేస్తున్నారు.

కొత్తగా నలుగురు!

మొదటిపేజీ తరువాయి..

తరువాత విస్తరణ చేపట్టాలని గతంలోనే రేవంత్ కు ఢిల్లీ నేతలు సూచించారు. దీంతో, ఈ నెల 29న మంత్రివర్గ విస్త-రణ ఉంటుందని సమాచారం. కీలకమైన హోం శాఖను సీతక్క ను ఇవ్వనున్నారు. అదే విధంగా విద్యా శాఖ మంత్రివ-ర్గంలోకి కొత్తగా వచ్చే వారిలో ఒకరికి కేటాయిస్తారని తెలుస్తోంది. ఇక రాష్ట్రంలో పెండింగ్ హామీల అమలు పైన ఇప్పటికే ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని హామీల అమలు దిశగా అడుగులు వేస్తోంది. పెన్షన్ పెంపు పైన ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భం గా ముదిరాజ్‌లకు ప్రాతినిధ్యం కల్పించేందుకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మంత్రిగా చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటించారు. మంత్రివర్గ విస్తరణలో శ్రీహరి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్‌ల పేర్ ఖరారైనట్లు తెలుస్తోంది. అదే విధంగా.. నిజామాబాద్ నుంచి సీనియర్ నాయకుడు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి పేరు సైతం బాగా వినిపిస్తోంది. ప్రస్తుత మంత్రివర్గంలో మైనార్టీల నుంచి ఎవరూ లేరు. దాంతో ఆ వర్గం నుంచి ఒకరికి అవకాశం ఉండొచ్చు. ప్రస్తుతం మంత్రివర్గంలోకి నలుగురిని చేర్చుకొని స్థానిక సంస్థల ఎన్నికల తరువాత మంత్రివర్గ ప్రక్షాళన ఉంటుందని సమాచారం.

క్రమశిక్షణతో పనిచేసే వారికి గుర్తింపు

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

నీలగిరివార్త భద్రాద్రి : గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసి ఇటీవల రాష్ట్ర డిజిపి గారి చేతుల మీదుగా రివార్డులు అందుకున్న అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు. భద్రాచలం పోలీస్ స్టేషన్లో గంజాయి అక్రమ రవాణా కేసుల్లోని నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సై శ్రీకాంత్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్‌కు ఇటీవల డీజిపి డా.జితేందర్ తమ కార్యాలయంలో రివార్డులను అందజేశారు.రివార్డులను అందుకున్న అధికారు లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108 shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/01957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం 26-11-2024

అయిన ముక్కల గ్రామంలో సిజనల్, డిసిజెస్ పై అవగాహన కార్యక్రమం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త.నవంబర్ 25.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని అయిన ముక్కుల గ్రామంలో సీజనల్, డీ సిజేస్ పై అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సి.హెచ్. రమేష్ బాబు,మలేరియా సూపర్వైజర్ , కందుల.. ఇజ్రాయేలు, చింతల. సూపర్వైజర్ కే. సత్యనారాయణ రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని అన్నారు. కూలర్లు, ఫ్రిజ్ టైర్లు, కొబ్బరి బోండాలలో, పూల కుండీలలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. కాచి చల్లార్చి వడపోసిన నీటిని త్రాగాలని చెప్పారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల్లో భారీగా నిలిచిపోయిన వాహనాలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 25.

ప్రకాశం జిల్లా,పెద్దదోర్నాల మండలం, దోర్నాల గణపతి అటవీ శాఖ చెక్ పోస్ట్ వద్ద భారీగా వాహనాలునిలిచిపోయాయి, ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. కార్తీకమాసం చివరి సోమవారము కావడంతో ఆదివారం రాత్రి 9 గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు అటవీశాఖ సిబ్బంది గణపతి ఫారెస్ట్ చెక్పోస్టు వద్ద భారీవానాల ను నిలిచి వేశారు. వాహనాలు భారీగా రద్దీ పెరిగింది. ఈ నేపథ్యంలో దేశము నలుమూలల నుండి కార్తీక మాసంలో నీ, చివరి సోమవారం అయినందున శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శనార్థం వచ్చే భక్తులతో దోర్నాల పట్టణము కిట కిట లాడింది. సోమవారము అటవీశాఖ ఫారెస్ట్ చెక్ పోస్ట్ అనుమతితో వాహనాలను అటవీశాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో పునరుద్దించారు. కార్తీకమాసంలో చివరి సోమవారము శ్రీశైలానికి వెళ్లేందుకు భక్తులు బారులు తీరారు. దీంతో గణపతి చెక్ పోస్ట్ నుండి సుమారు రెండు కిలోమీటర్ల మేరకు వాహనాలు భారీగా నిలిచిపోయాయి. పెద్ద దోర్నాల ఎస్ఐ. వి. మహేష్. పోలీస్ సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, భారీగా ఉన్న వాహనాలను శ్రీశైలానికి నెమ్మదిగా తరలించారు.

క్రిస్మస్ పండుగకు మొదలైన సందడి

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 25.

ప్రకాశం జిల్లా,పెద్ద దోర్నాల %ఎ% మండలం లో క్రిస్మస్ పండుగకు సందడి మొదలు కావడంతో చర్చలను సర్వాంగ సుందరంగా, రంగులతో తీర్చిదిద్దుతున్నారు. పెద్ద దోర్నాల మండలంలోని అయిన ముక్కుల గ్రామం ఎస్సీ పాలెంలో చర్చ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో 15 అడుగుల స్టార్ ను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు, మరియు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్చి యూత్ కమిటీ సభ్యులు, ఎస్సీ పాలెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (25 నవంబర్)

కర్నూలు ఎంఆర్సీ కన్వెన్షన్ హాల్ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైన ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి.

జమ్మి దోర్నాల సిసి రోడ్డుకు శంకుస్థాపన.

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 25.

.ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం లోని జమ్మి దోర్నాల గ్రామం పంచాయితీ, జమ్మి దోర్నాల గ్రామానికి కూటమి ప్రభుత్వం సీసీ రోడ్డు గాను 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో జమ్మి దోర్నాల గ్రామంలో సిసి రోడ్డు నిర్మించుటకు సోమవారం శంకుస్థాపన టిడిపి నాయకులు షేక్. మంజు,ఆదినారాయణ, కాశయ్య, వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు ప్రజలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మంజూ మాట్లాడుతూ, జమ్మి దోర్నాల గ్రామస్తులు నసేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లో గుంతలు బడి, నడిచేందుకు అనుకూలముగా లేకపోవడంతో, గ్రామము టిడిపి నాయకులు ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి. ఎరిక్షన్ బాబు,విన్నవించుకున్నారు. కూటమి ప్రభుత్వముతో మాట్లాడి సిసి రోడ్ల కు 10 లక్షల రూపాయలను మంజూరు చేశారుఅన్నారు.ఈ నిధులతో సోమవారము సీసీ రోడ్లు నిర్మించేందుకు శంకుస్థాపన చేశామన్నారు. జమ్మి దోర్నాల గ్రామానికి సీసీ రోడ్డుకు 10 లక్షల రూపాయలు మంజూరు చేయించిన ఎరి ఎరిక్షన్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రంగులు మాయం.. దుప్పట్లూ దూరం

- వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఘనంగా చెప్పుకొచ్చిన కానీ పరిస్థితి పూర్తిగా భిన్నం
- రోజుకో రంగు బెడ్‌షీట్ ఊసే లేదాయే దవాఖానాకు వెళ్తే.. వణుకే
- వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఘనంగా చెప్పుకొచ్చిన కానీ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉన్నలిహైదరాబాద్ గాంధీఆసుపత్రి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఈ ఫొటో చూశారా.. గాంధీ ఆసుపత్రి మూడో అంతస్తులోని జనరల్ మెడిసిన్ వార్డు.

మలేరియా, డెంగీ, చికున్‌గన్యా జ్వరాలతోపాటు ఇతర రోగులతో ఎప్పుడూ కిటకిటలాడుతూ ఉంటుంది. ఇందులో 20కి పైగా మంచాలు ఉండగా.. ఒక్కదానిపై కూడా బెడ్‌షీట్ లేకపోవడం రోగుల దుస్థితికి అద్దం పడుతోంది. కొన్ని రోజులుగా మంచంపై దుప్పటి పరిచే నాథుడే కన్పించడం లేదు. కొందరు సొంతంగా దుప్పట్లు తెచ్చుకుంటున్నారు. లేని వాళ్లు బయట దుకాణాల్లో కొనుక్కొంటున్నారు. కొనుక్కోలేని వారు చలికి వణుకుతూ దోమలతో సహవాసం చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు దుప్పట్లు సరఫరా చేస్తే వాటితో నెట్టికొస్తున్నారు.

గొప్పగా చెప్పి.. వేయడమే మరిచి

సర్కారు దవాఖానాల్లో గతంలో రోజుకో రంగు బెడ్‌షీట్ ప్రవేశపెడుతున్నట్లు అప్పట్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఘనంగా చెప్పుకొచ్చారు. కేంద్ర ఆరోగ్యశాఖ మార్గదర్శకాల ప్రకారం నిబంధనల్లో మార్పులు చేర్పులు చేస్తున్నట్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగా తొలి విడతగా తెలుపు, గులాబీ, ఊదా రంగుల బెడ్‌షీట్‌లను ప్రవేశపెట్టారు. గతంలో తెలుపు రంగు బెడ్‌షీట్లు మాత్రమే ఉండేవి. బదులుగా రోజూ ఒక రంగు వాడటం వల్ల తరచూ పడకలపై దుప్పట్లు మార్చడంతోపాటు ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడే వీలు ఉంటుంది. ఈ ఉద్దేశంతోనే రంగుల బెడ్‌షీట్ల విధానం తెరపైకి తెచ్చారు. ఏడాది వరకు గాంధీ, ఉస్మానియా ఇతర ఆసుపత్రుల్లో ఈ రంగుల బెడ్‌షీట్లు దర్శనమిచ్చాయి. తర్వాత మెల్లగా ఇవి కనుమరుగై మళ్లీ తెలుపు రంగువే దర్శనమిచ్చాయి. ప్రస్తుతం వాటికి కూడా దిక్కులేదని రోగులు వాపోతున్నారు. గాంధీ ఆసుపత్రిలోని పలు వార్డుల్లో అసలు పడకలపై దుప్పట్లే వేయడం లేదని చెబుతున్నారు. పరుపులు సైతం చిరిగి పోవడంతో ఇబ్బందిగా ఉంటోంది. ఉస్మానియాలో దుప్పట్లు ఉన్నా2-3 రోజులకొకసారి మార్చుతున్నారు. దుప్పటి మార్చాలంటే సిబ్బంది చేయి తడపాల్సి వస్తోందని రోగులు

చెబుతున్నారు.

చలి..ఇన్‌ఫెక్షన్ల వ్యాప్తి

చలి తీవ్రత పెరిగింది. గాంధీ ఆసుపత్రిలో 1500, ఉస్మానియాలో 1169 వరకు పడకలు అందుబాటులో ఉన్నాయి. అంతకుమించి రోగులు వస్తున్నారు. ఈ నేపథ్యంలో పడకలపై దుప్పట్ల కొరత వేధిస్తోంది. ఉతుక్కునే అవకాశం లేకపోవడంతో రోజుల తరబడి అవే వినియోగించడం వల్ల ఇన్‌ఫెక్షన్ల వ్యాప్తి పెరిగి ఇతరులకు సోకే ప్రమాదం ఉందని అంటున్నారు. వాస్తవానికి నిత్యం పడకలపై దుప్పటి, తలగడ కవర్లు మార్చాలి. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎలక్ట్రానిక్ కాంటాలు ఐకెపి సెంటర్లకు పంపిణీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి నియోజకవర్గం భిక్నూరు మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎలక్ట్రానిక్ కాంటాలు ఐకెపి సెంటర్లకు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ ఇలియాస్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయిం చాలని తెలిపారు.రైతు సంక్షేమంలో భాగంగా మద్దతు ధర నిర్ణయించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రభుత్వం చేస్తోందని, కొనుగోలు కేంద్రాల నుండి వడ్లను తరలించడానికి లారీలను ఏర్పాటు చేసి ఎలాంటి ఆటంకం లేకుండా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుంది. కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆర్‌పీఎం 18 నుంచి 20 వరకు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సన్నరకం వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుందని, ఈ క్రమం లో భాగంగా సన్నరకం, దొడ్డు రకం వడ్ల సేకరణకు వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేశారు అన్నారు.జిల్లాలో గుర్తించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కేంద్రాలకు అవసరమైన యంత్రాలు, పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు సాఫీగా ఎలాంటి ఆటంకం లేకుండా జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో భీమ్ రెడ్డి. అనంతరెడ్డి. సుతారి రమేష్. యాదవ రెడ్డి. రమేష్ గౌడ్. నౌసిలాల్ నాయక్. సుదర్శన్. స్వామి. లింబాద్రి. దయాకర్ రెడ్డి. గాల్ రెడ్డి. లింగారెడ్డి. నరసింహారెడ్డి. భూమా గౌడ్. నాగరాజు . సిద్దయ్య. సాయిలు. ఐరేన్ సందీప్. కన్నయ్య. వెంకటేష్ పాల్గొన్నారు.

చిలకలడోన్‌లో కాంట్రాక్ట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్, డిమాండ్

మంత్రాలయం నీలగిరి వార్త (25 నవంబర్)

మంత్రాలయం మండలం చిలకలడోన్ గ్రామ సీసీ రోడ్లు కాంట్రాక్ట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్లు పూర్తి వేయకుండా సగం వేసి సగం మధ్యలో వదిలేయడం ఏంటిని గ్రామ ప్రజలు ఆవేదన తెలుసుకొని అధికారులు తక్షణమే చర్యలు తీసుకోని సీసీ రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. అలాగే తూతూ మంత్రాంగా సగం సగం రోడ్లు వేసే సీసీ రోడ్లు వేసే కాంట్రాక్టు లకు బిల్లులు వేయరాదని, అలాగే కాంట్రాక్టు లైసెన్స్ కూడా రద్దు చేయాలనీ తెలిపారు. పూర్తి సీసీ రోడ్లు వేసిన కాంట్రాక్టులకు మాత్రమే సీసీ రోడ్లు బిల్లులు వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంతోషమ్మ, ఏమిలమ్మ, సుశీలమ్మ, సునందమ్మ, సత్యవేదమ్మ, శాంతిమ్మ, సుశీలమ్మ, మరియమ్మ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా మందిరంలో కోటి దీపోత్సవం

పెద్ద దోర్నాల, నీలగిరి వార్త నీలగిరి నవంబర్ 25.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల్లోని శ్రీశైలం రోడ్ లో వెలసిన సాయిబాబా మందిరము నందు సోమవారము కోటి దీపోత్సవం కార్యక్రమం లో మండలంలో సుమారు360 మంది మహిళలు పాల్గొని కోటి ఒత్తులతో దీపాలను వెలిగించారు.సాయిబాబా ఆలయ మందిరంలో రంగురంగుల ముగ్గులు వేసి, రంగురంగుల పూలతో ముగ్గులను అలంకరించి, మట్టి ప్రమిదల్లో నువ్వుల నూనె పోసి కోటి వత్వలను కార్తీక మాసంలో చివరి సోమవారం కావడంతో అధిక సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించారు.కోటి దీపాలను వెలిగించిన భక్తులందరికీ తీర్థ ప్రసాదములను స్వీకరించి, అల్పాహారమును తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నా. ఆదీశ్వర ప్రసాదు. మహిళలు,ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సీ.ఐ.ప్రభాకర్ రావు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 25.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, దోర్నాల్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, ప్రమాదాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సావిత్రి అధ్యక్షతన సోమవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎర్రగొండపాలెం సిఐ. ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకుతెలిపారు.సైబర్ నేరాలు, ప్రమాదాలు, చట్టాలపై విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల ఎస్ఐ. వి.మహేష్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సావిత్రి, కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులుపాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ గెలుపులో అహర్నిశలు కృషి!!

- పొన్నం వీరాభిమాని బొంకూరి"యాదగిరి"

- గత బిఆర్ఎస్ ప్రభుత్వం పై అలుపెరుగని పోరాటం!

- అభివృద్ధి కోసం ధర్నాలు నిలదీతలు చివరికి పోలీసుల చేత అక్రమ అరెస్టులు

- హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ని పెద్ద ఎత్తున అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో అక్రమ అరెస్టుతో నేటికి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా...

ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి

మీ కుటుంబ వివరాలు ఏంటి మీరెన్నో వారు?
జ: మా నాన్న బొంకూరి ఐలయ్య తల్లి పేరు లక్ష్మి వారికి నలుగురు సంతానం అందులో మూడో వ్యక్తిని నేను నా తర్వాత చిన్న తమ్ముడు.. మా స్వగ్రామం మండలం ఎల్కతుర్తి ప్రస్తుతం హనుమకొండ జిల్లా అయినప్పటికీ ఉమ్మడి కరీంనగర్ జిల్లానే..

మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గెలుపులో మీ పాత్ర ఏంటి మీ కృషి ఎంత?
జ: అభివృద్ధికి ఆమెడ దూరంలో ఉన్నటువంటి హుస్నాబాద్ ప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్రం వస్తే అభివృద్ధి చెందుతుంది అనే ఆకాంక్ష అందులో తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుటుంబానికి సన్నిహితమైనటువంటి కుటుంబం వోడితల కుటుంబం తెలంగాణ రాష్ట్రం వచ్చిన మొదటి హుస్నాబాద్ ఎమ్మెల్యే అందులో కెసిఆర్ కు సన్నిహితంగా ఉండడంతో ఎంతో అభివృద్ధి చెందుతూ అనే ఆశతో ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో లేకపోవడం 9 సంవత్సరాలు చూసి నూతన నాయకత్వం వస్తేనే అభివృద్ధి సాధ్యమని భావించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అందులో నా వీరాభిమాని పొన్నం ప్రభాకర్ కు హుస్నాబాద్ నుంచి పోటీ చేసే అవకాశం కల్పించడంతో గెలిపించుకుంటే అభివృద్ధి లేకపోతే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంట దని ఒక నిర్ణయానికి వచ్చి ఎట్టకేలకు హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్ ను గెలిపించుకోవాలని సంకల్పంతో వృత్తిరీత్యా ప్రైవేటు ఉద్యోగినప్పటికీ రెండు నెలల పాటు ఉద్యోగాన్ని వదులుకొని సంపాదించిన జీతం నుండి ఖర్చులు పెట్టుకుంటూ గెలుపే లక్ష్యంగా కృషి చేయడం జరిగింది నా ఉద్యోగాన్ని కంటే ముఖ్యంగా అభివృద్ధి ముఖ్యమని పొన్నం ప్రభాకర్ కు పార్టీ టికెట్ కేటాయించక ముందే బిఆర్ఎస్ పై పలుమార్లు ధర్నాలు రాస్తారోకోలు చేయడం జరిగింది అభివృద్ధి విషయంలో.

మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను ఎందుకు అడ్డుకోవాల్సి వచ్చింది?
జ: దళిత బంధు పేరుతో హుస్నాబాద్ నియోజకవర్గంలో దళితులకు వచ్చినటువంటి యూనిట్లను మంజూరు చేయకుండా తన వద్ద ఉంచుకుంటూ కాలాక్షపం చేస్తూన సతీష్ కుమార్ ను చూసి నిలదీయాలని కసితో నా పోరాటంతో ఎంతో కొంత మంది దళితులకు న్యాయం జరుగుతుందనే సంకల్పంతో మాజీ ఎమ్మెల్యే అడ్డుకోవాల్సి వచ్చింది అడ్డుకోవడానికి పెద్ద ఎత్తున దళితులతో ప్రయత్నిస్తున్న క్రమంలో కొంతమంది సతీష్ కుమార్ తన అనుచరులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ముందస్తు అరెస్టు చేయడం జరిగింది అరెస్టు విషయాన్ని తెలుసుకున్న స్థానికంగా ఉన్నటువంటి నాకు అన్ని విధాలుగా ఉన్నటువంటి సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు పోలీస్ స్టేషన్ కు వచ్చి శాంతియుతంగా నిరసన తెలుపుతే తప్పేంటనే అక్రమ అరెస్టు చేయడం సరి కాదన్న విషయం పోలీసులతో వాదోపన జరిగే క్రమంలో విషయం తెలుసుకున్న పొన్నం ప్రభాకర్ గౌడ్ వెంటనే కరీంనగర్ నుండి బయలుదేరి వచ్చి అక్రమ అరెస్టు చేసిన నన్ను విడుదల చేపియడం జరిగింది.

కాంగ్రెస్ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు అమలు సాధ్యమేనా?
జ: కాంగ్రెస్ పార్టీకి ఈ దేశాన్ని చాలా సంవత్సరాలు పరిపాలించిన అనుభవం ఉంది.. ప్రజలు ఏంటి వాళ్ళ అవసరాలు ఏంటి ప్రజలకు ఎటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పథకాలను చేపడితే బాగుంటుందని లోతుగా అధ్యయనం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆ తరుణంలోనే ప్రతి ఒక్కరికి కులము మతము లింగ విభాగం లేకుండా అందరికీ న్యాయం జరగాలని కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఐదు లక్షల వరకే గత ప్రభుత్వంలో ఉన్నప్పటికీ పది లక్షల వరకు పొడిగించడం అయినది రైతు పండించినటువంటి సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ తో రైతు ఖాతాలో జమ చేస్తున్నారు సన్న రకం వరి పండించిన ప్రతి రైతుకు రైతు బంధు కంటే బోనస్ తోనే ఎక్కువ లాభం జరిగింది ఆరు గ్యారంటీల్లో వృద్ధులు వితంతువులు వికలాంగులకు ఏ హామీ అయితే ఇచ్చారో ఆ హామీని 2025 నూతన సంవత్సర కానుకగా వృద్ధులు వితంతులకు ఒంటరి మహిళలకు 4000. వికలాంగులకు డయాలసిస్ పేషెంట్లకు త్వరలోనే అమలు చేయబోతున్నారు. గత ప్రభుత్వంలో గుట్టలు పుట్టలు రియల్ ఎస్టేట్ వ్యాపారుల వెంచర్లకు రాష్ట్ర ఆదాయాన్ని వాటికి పంచగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రైతులకు రైతుబంధు అందాలనే ఉద్దేశంతో ఏ 15000 రైతు బంధుగా ప్రకటించిందో ఆ ప్రకటన త్వరలోనే రైతులకు శుభవార్త కాబోతుంది.

బోనస్ కాంగ్రెస్ నాటకం అంటున్న ప్రతిపక్షాలు వాటిపై మీ వివరణ ఏంటి?
జ: కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన కాలంలో ఈ దేశానికి వెనుముకైనటువంటి రైతులను ఆదుకోవాలని లక్ష్యంతో రైతులు నారుమడులు దున్నకముందే నేడు సంక్షేమ హాస్టల్లో కు రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇయ్యాలనే లక్ష్యంతో సన్న రకం వడ్లు పండించిన రైతులకు ఇస్తున్నటువంటి ధరతో పాటు అదనంగా ప్రతి క్వింటాకు 500 రూపాయలు చెల్లిస్తామని స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగింది ప్రతిపక్ష నాయకులు ఎక్కడ రైతు ఖాతాలో జమ చేస్తే మా

ఉనికి కోల్పోతామని ఉద్దేశంతో అసత్య ఆరోపణలు చేస్తూ రైతులను తప్పు దోవ పట్టయించాలని ఆలోచన చేశారు కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి అంశానికి కట్టుబడి సన్న రకం పండించిన పంటకు రైతుల ఖాతాల్లో బోనస్ నగదును జమ చేస్తున్నాయి కొంతమంది పంట పండిపోయిన వారు వ్యవసాయం అంటే ఏంటో తెలియని వారు ఏదో ఒక నింద వేయాలని కొన్ని యూట్యూబ్ ఛానల్ ప్రతిపక్ష పార్టీలకు అనుకూలమైన పత్రికలలో రాధాంతాలు చేస్తున్నాయి అటువంటివారు వారి గ్రామంలో వాడలో సన్న రకం ధాన్యం పండించి బోనస్ అందుకున్న రైతుల యొక్క ఖాతాలు పరిశీలిస్తే వాళ్లకు తెలుస్తుంది.

వృద్ధులు వితంతువులు వికలాంగులు కాంగ్రెస్ పార్టీ పెన్షన్లు ఇవ్వకుండా మోసం చేసిందని అంటున్నారు మీ వివరణ ఏంటి?

జ: మరోసారి చెబుతున్న కాంగ్రెస్ పార్టీ జాప్యం చేసిందంటే ఒక విధంగా ఒక లక్ష్యంగా న్యాయబద్ధంగా ఎవరికి అందాల్లో వారికి అందాలనే లక్ష్యం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనలో రాష్ట్రవ్యాప్తంగా కొంతమంది దళారులు తయారై అమాయకమైన ప్రజల వద్ద ఒక వ్యక్తి నుండి పదివేల రూపాయల నుండి 20వేల రూపాయలు లంచం తీసుకుంటూ పెన్షన్ల కోసం సదరం సర్టిఫికెట్లు ఇప్పిస్తామంటూ అన్ని సకలాంగులైన కూడా వారికి సర్టిఫికెట్ ఇవ్వడంతో వృద్ధాప్యానికి రాకున్న కూడా ఆధార్ కార్డులో ఎడిటింగ్ చేసి అందవలసిన వారి కంటే అన్ని అవయవాలు సక్రమ ఉన్న వారికే పింఛన్ అందుతున్నాయి అందుగ్గాను రాష్ట్ర ప్రభుత్వం నిజమైన వృద్ధులు వితంతువులు వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారము వృద్ధులు వితంతులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు నూతన సంవత్సర కానుకగా ఇవ్వబోతుంది ఇందులో ముఖ్యంగా నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతే సంతోషం అక్రమంగా పెన్షన్ పొందుతున్న వారిని గుర్తించి తొలగించినట్టయితే రాష్ట్రవ్యాప్తంగా లక్షలలో జనాలు బయటికి వస్తారు. అప్పుడే నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది నూతన సంవత్సరంగా కాంగ్రెస్ తప్పకుండా ఇవ్వబోతుంది చూడండి..

అభివృద్ధి కోసం ధర్నాలు రాస్తారోకోలు చేయడం గత ప్రభుత్వా ప్రజాప్రతినిధులను అడ్డుకున్నారు.. మీరు గెలిపించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తో అభివృద్ధి సాధ్యమేనా?
జ: అభివృద్ధి చేస్తే ఏ ప్రభుత్వాన్ని ఏ ప్రజా ప్రతినిధులను ఎవరు అడ్డుకోరు ప్రజాప్రతినిధులుగా కలిసి అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తే ఏ ప్రభుత్వాన్ని అయినా ప్రజలు తిరగబడతారు ఆ క్రమంలోని తొమ్మిది సంవత్సరాలు ఎమ్మెల్యేగా గెల్పొంది అభివృద్ధికి భూమికి ఆకాశానికి దూరం ఉన్నంత దూరంలో హుస్నాబాద్ ఉండడంతో మరోసారి ఆ ఎమ్మెల్యే ఎమ్మెల్యే అయితే మరింతగా కరువు అడవి ప్రాంతంగా మిగులుతదనే విషయాన్ని గ్రహించి గత ప్రభుత్వంపై ధర్నాలు రాస్తారోకోలు చేయడం జరిగింది వారు కూడా అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అర్థమైన ప్రయత్నాలు చేసినప్పటికీ చివరికి వారిని తొలగించడం జరిగింది. వీరన్నట్టుగా మీరు గెలిపించుకున్న పొన్న ప్రభాకర్ తో అభివృద్ధి సాధ్యమైన అన్న విషయానికి స్పష్టమైన వివరణ ఇస్తా నేను చెప్పడం కాదు 11 నెలల కాలంలోనే హుస్నాబాద్ లో ఉన్నటువంటి ఏడు మండలాలకు పొన్నం ప్రభాకర్ తెచ్చినటువంటి అభివృద్ధి నిధులు ఎంత గత తొమ్మిది సంవత్సరాల కాలంలో పరిపాలన చేసినటువంటి ఎమ్మెల్యే తెచ్చిన నిధులు ఎంత నేను చెప్పడం కాదు జీవో రూపకంగా రైట్ ఇన్ఫర్మేషన్ ఆక్ట్ కింద అడిగినట్లయితే మీకు కూడా తెలుస్తుంది నేను మంత్రి వీరాభిమాని కాబట్టి నేను చెప్పితే గొప్పలు చెప్పుకున్నట్టు అవుతుంది కాబట్టి ప్రతి విషయాన్ని గతాన్ని ప్రస్తుతాన్ని హుస్నాబాద్ ప్రజలు గమనిస్తున్నారు ముఖ్యంగా నా సొంత మండలమైన ఎల్కతుర్తి మండలానికి ఎన్నికల ముందు ఎల్కతుర్తి మండలం యొక్క ముఖచిత్రాన్ని మారుస్తా అన్నమాట ప్రకారము కూడా అర్బన్ డెవలప్మెంట్ నుండి 1.45 కోట్ల రూపాయలతో సుందరీకరణకు పనులు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయి అందులోనే భాగంగా చిరు వ్యాపారులు కోరినటువంటి కాంప్లెక్స్ నిర్మాణం కూడా త్వరలోనే జరగబోతుది ఈ తరుణంలోని సుందరి కరుణకు ప్రతి ఒక్క చిరు వ్యాపారులు స్వచ్ఛతంగా వారి సహకారంతో ఈరోజు రోడ్డుకు ఉన్నటువంటి డబ్బాలను తీసివేయడం జరిగింది. మరికొద్ది రోజుల్లో అభివృద్ధికి ముఖచిత్రం ఎల్కతుర్తి ఆ ముఖచిత్రమే పొన్నం ప్రభాకర్ యొక్క హుస్నాబాద్ యొక్క అభివృద్ధికి చిరునామాగా చిరస్థాయిలో ఒక ముఖచిత్రాన్ని చూపించబోతుంది. త్వరలో.

ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్టు పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వము ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్టుగా మెదక్ జిల్లాను సెలెక్ట్ చేయడంప్రభుత్వానికి ధన్యవాదాలు

మెదక్ పట్టణ కన్వీనర్,5 వ వార్డ్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు

నీలగిరి వార్త: మెదక్ జిల్లా బ్యూరో: నవంబర్ 25:

మెదక్ జిల్లాలో కేవలం ఒక గ్రామము హవేలీఘనపూర్ మండలం లింగసానిపల్లి, నర్సాపూర్ మున్సిపాలిటీలో ఒక వార్డును మాత్రమే పైలెట్ ప్రాజెక్టు సర్వేకు సెలెక్ట్ చేయడం ద్వారా ప్రభుత్వం కాలయాపన చేయడానికి జిల్లాకు రెండు ప్రాంతాలను సెలెక్ట్ చేయడంపై ప్రభుత్వం యొక్క నిజస్వరూపం బయట పడుతుంది పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలంటే చిత్తశుద్ధితో మండలానికి ఐదు గ్రామాలు పట్టణానికి ఐదు వార్డులను పైలెట్ ప్రాజెక్టుగా సెలెక్ట్ చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

అంగరంగ వైభవంగా నిశ్చితార్థం

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 25:

అంగరంగ వైభవంగా మెదక్ పట్టణానికి చెందిన రాయి కంటి కవిత నాగరాజు గుప్తా, కుమారుడు మనీష్ కుమార్ గుప్తా నిశ్చితార్థ సోమవారం నాడు నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో సప్తగిరి కన్వెన్షన్ హాల్లో జరిగింది.ఈ కార్యక్రమానికి మెదక్ పట్టణం నుండి వైశ్య కులస్తులు రాయి కంటి నాగరాజు కుటుంబ బంధువులు, మిత్రులు, పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. వధువు సంయుక్త, తల్లిదండ్రులు గట్టు సునీత –రవీందర్, భారీ నిశ్చితార్థ ఏర్పాట్లు చేశారు. నిశ్చితార్థం అనంతరం జరిగిన ఈవెంట్ లో మనీష్ కుమార్ గుప్తా– సంయుక్త, నృత్యం చూపురులను అలరించింది అంగరంగ వైభవంగా జరిగిన నిశ్చితార్థంలో ఇరు కుటుంబాల బంధువులు మిత్రులు పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

చిన్న కోడెల వేలంపాట ద్వారా ఆదాయం 69,700/-

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి జాతర నందు భక్తుల ద్వారా వచ్చిన చిన్న కోడెలు రైతులకు, వ్యవసాయ దారులకు బహిరంగ వేలం పాట ద్వారా ఇవ్వగా (6) జతలకు రూ.69700=00 లు వచ్చినవి.కేరెళ్లి, మున్నూరు సోమారం, గోదాంగూడ, నవాబ్ పేట్ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొని కోడెలను తీసుకున్నారు. ఇట్టి వేలం పాట దేవాదాయ శాఖ పరిశీలకులు డి. మధుబాబు , భక్తుల సమక్షం లో జరిగిందని ఆలయ ధర్మకర్త ఎన్. పద్మనాభం, ఈ ఓ, టి. నరేందర్ తెలిపారు.

సర్దన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మ్యాజిక్ చేస్తున్న నరేష్, విజ్ఞాన శాస్త్రంలో మానవ జీవితం ముడిపడి ఉంది

హవేలీ ఘనపూర్ ఎస్సై సత్యనారాయణ

మెదక్ జిల్లా బ్యూరో :నవంబర్ 25:

హవేలీ ఘనపూర్ మండలం లోని సర్దన గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన శాస్త్రం మానవ జీవితం తొమ్మిడిపడి ఉందని హవేలీ ఘనపూర్ ఎస్సై సత్యనారా యణ, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హవేలీ ఘనపూర్ పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో మండల పరిధిలోని సర్దన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళల రక్షణ–వ్యక్తిత్వ వికాసం–సైన్సు– మూఢ నమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమా వేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఐ సత్యనారాయణ, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢ నమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరు కోవాలన్నారు.ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహ స్యాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జయానందు,శంకర్, వరప్రసాద్,ఇంచార్జి హెచ్ఎం పోచయ్య,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

డిటిసి అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ లోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో 271 మంది ట్రైనీ కాన్స్టేబుల్ లకు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన సందర్భంగా ట్రైనీ పోలీస్ అధికారులకు శిక్షణ ఇచ్చిన అధికారులతో ఈ రోజు జిల్లా ఎస్పీ సమావేశం అవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిటిసి లో 271 మందికి గాను 271 మంది ఇండోర్, ఔట్ డోర్ తో పాటు అన్ని పరీక్షలలో ఉత్తీర్ణత అవ్వడం చాల మంచి విషయం.సమాజం లో ఎల్లప్పుడు గురువులకు అత్యున్నత స్థానం ఉంటుంది. 271 మందికి శిక్షణ అందించే అవకాశాన్ని గౌరవంగా భావించాలి.ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అన్ని విషయాలలో శిక్షణ అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు, ట్రైనీ కాన్స్టేబుల్ లు క్రమశిక్షణ, సమయపాలన కల్గిన ఉత్తమమైన పోలీస్ అధికారులుగా తీర్చిదిద్దడమే శిక్షణ యొక్క ముఖ్య లక్ష్యం, అందరు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ట్రైనీ కాన్స్టేబుల్ లకు ఎక్కడ కూడ ఎలాంటి లోటు లేకుండా సాధారణ పౌరుడి నుండి అన్ని ఒడిదుడుకులను తట్టుకొని, పోలీస్ శాఖలో పని చేసే విధంగా తీర్చిదిద్దిన డీటీసీ ప్రిన్సిపల్ పి వి మురళీధర్ కు ప్రత్యేక అభినందనలు అని ఎస్పీ తెలియజేయడం జరిగింది.

విజయవంతంగా శిక్షణ పూర్తి అయిన సందర్భంగా ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పీ కి డీటీసీ ప్రిన్సిపల్ మేమంటో అందించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమం లో డీటీసీ ప్రిన్సిపల్ పి వి మురళీధర్ ఏ ఆర్ డి ఎస్ పి వీరేష్ , సి ఎల్ ఐ వెంకట్రాం, ఆర్ ఐ లు అంజాత్ పాషా, డేవిడ్ , ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

పలు కార్యక్రమాలలో పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

చేవెళ్ళ మండలం దామరగిద్ద గేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎం.కె. ఫ్యామిలీ రెస్టారెంట్
శంకర్ పల్లి మండలం పిల్లిగుండ్ల కాంతి రెడ్డి ,నూతన గృహ ప్రవేశ కార్యక్రమం
మొయినాబాద్ మండలం కనక మామిడి గేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కార్జ్ %ఉ% స్ప డిటైలింగ్ స్టూడియో షాప్ లకి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన లిచేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేనా భీమ్ భరత్ వీరితో పాటుగా పాల్గొన్న చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట రెడ్డి , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ , చేవెళ్ళ మండల యూత్ కాంగ్రెస్ మద్దెల శ్రీనివాస్ , శంకర్ పల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి , సీనియర్ నాయకులు , యూత్ కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని 1007 పాఠశాలలకు ఫెసిలిటేషన్ గ్రాంట్స్ విడుదల

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి (1007) ప్రభుత్వ, స్థానిక సంస్థ మరియు ఆదర్శ పాఠశాలల పారిశుధ్య కార్యక్రమాల నిమిత్తమై తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం మూడు నెలలకు గాను రూ.1 ,68,93,000/– నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ నిధులను పైన పేర్కొన్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఖాతాల్లో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.దీని ద్వారా పాఠశాలల్లోని పరిసర ప్రాంతాలు , మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది.ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ ఉండాల్సిన బాధ్యత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పైన ఉంటుంది.

60 ఫీట్ల రోడ్డును 20 ఫీట్లకే కుదించి సిసి రోడ్డు వేసిన అధికారులు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ప్రధాన రహదారి నుండి మంజీరా రోడ్డుకు లింకు రోడ్డు ఆర్టీసీ కాలనీ వద్ద గతంలో 150 ఫీట్ల రోడ్డు ఇట్టి రోడ్డును ప్లాట్ల యజమానుల అభ్యర్థన మీరకు 60 ఫీట్లకు కుదించారని శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్. ఉపాధ్యాక్షుడు మిద్దెల మల్లారెడ్డి తెలిపారు అయితే ప్రజలకు 60 ఫీట్ల రోడ్డు అయితే 60 ఫీట్ల రోడ్డును పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఆక్రమణలను తొలగించి వెనక్కి జరిపే విషయంలో విఫలమైనారని తెలిపారు ఇట్టి 60 ఫీట్ల రోడ్డులో కరెంటు స్తంభాలు వున్నాయి వాటిని తీసి వెనక్కి జరిపి అప్పుడు సీసీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోస్తే వచ్చిపోయే స్కూల్ బస్సులకు గాని దాదాపు రోజు పదివేల మంది తిరిగే రహదారి కి ఇబ్బంది ఉండదని ఇది ఇట్టి రోడ్డు కు లక్షల రూపాయల డబ్బులు ఖర్చు పెట్టి మళ్ళీ అదే 20 ఫీట్ల రోడ్డు గుండా పోయే కర్మ ప్రజలకు ఏమున్నదని బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షుడుగా డిమాండ్ చేశారు . అధికారులు ఇప్పటికైనా ఇట్టి రోడ్డును వెంటనే పరిశీలించి ఎవరైతే రోడ్డులో ఉన్న వారికి డబ్బు రావాల్సి ఉంటే ఇచ్చి వెనక్కి జరపగలరని మిద్దెల మల్లారెడ్డి కోరారు.

దేవరకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్నాక్స్ అందజేత

దేవరకొండ నీలగిరి వార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు దేవరకొండలో పదవ తరగతి విద్యార్థులకు కొండమల్లేపల్లి మండలంలోని ఘాజీ నగర్ గ్రామానికి చెందిన దాత వర్త్య రమేష్ నాయక్ స్నాక్స్ అందజేయడం జరిగింది .ఈ స్నాక్స్ స్టడీ అవర్స్ లో విద్యార్థులకు ఎనర్జీకి అవసరమని అడగంగానే వారు వెంటనే ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అడగంగానే కి ఒప్పుకోవడం జరిగింది ప్రధానోపాధ్యాయుల కోరిక మేరకు విద్యార్థులకు ఈ రోజు నుండి పదవ తరగతి పరీక్ష మార్చి వరకు ప్రతిరోజు సాయంత్రం పూట అందించడానికి వారు ముందుకు వచ్చారు కావున పాఠశాల తరఫున వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్ ఇదంపల్లి ప్రధానోపాధ్యాయులు నాళ్ళ గోవర్ధన్ స్నాక్ ఇన్చార్జి %హ%. రవి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బక్కయ్య పెద్దన్న కొర్ర లోక్యా నాయక్ నాగరాజు పండరినాథ్ శ్రీపతిరావు కళ్యాణి, శోభారాణి బాబ్జి లక్ష్మయ్య వెంకటేశ్వర్లు ప్రవీణ్ కుమార్ గిరి శ్రీనయ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శ్రీ రుద్ర సహిత శ్రీ సూక్త హెూమం

దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో సోమవారం శ్రీ మహాగణపతి పూజ శ్రీ దుర్గా మాత పూజలు నిర్వహించి దేవాలయ ప్రధాన ద్వారా పూజలు నిర్వహించినట్లు దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ తెలిపారు. శ్రీ భవానీ మృత్యుంజయ స్వామి వారికి లఘున్యాస రుద్రాభిషేకం మహా హారతి నిర్వహించి దుర్గామాత కు మహిళలచే పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం శ్రీ భవానీ మృత్యుంజయశ్వర స్వామి శ్రీ రుద్ర సహిత శ్రీ సుక్త హెూమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మసన మణిదీప్ కోశాధికారి చేరుపెల్లి యల్లయ్య, ట్రస్ట్ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉమెన్ కమిషన్ మెంబర్ డాక్టర్ కొమ్ము ఉమాదేవి యాదవ్ పర్యటన

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఉమెన్ కమిషన్ మెంబెర్ డాక్టర్ కొమ్ము ఉమాదేవి యాదవ్ సోమవారం నాడు సూర్యాపేట జిల్లాలో పర్యటించారు. పర్యటనలో భాగంగా జిల్లాలోని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె. నర్సింరావు తో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖలోని సఖి కేంద్రం మరియు చిల్డ్రన్స్ హెూమ్ విజిట్ చేశారు. తదనంతరం చివ్వేంల మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలని కూడా సందర్శించి పాఠశాలలోని మౌళిక సదుపాయాల గురుంచి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనాలలో గల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ హేమలత, జిల్లా మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య, ఐసీపీఎస్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

సరస్వతి విద్యా మందిర్ పాఠశాలల యజమాన్యం ముందంజ

మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

పేద విద్యార్థినీ ,విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో మా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని – ట్రస్ట్ సెక్రటరీ, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తెలిపారు

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం ఆ ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చేపడతారన్న విషయం మనందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా చందానగర్ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో దాదాపు 500 మంది విద్యార్థినీ ,విద్యార్థులకు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ యాజమాన్యం వారి చేతుల మీదుగా ఉచిత బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థుల కంటే ఈ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు చాలా ప్రతిభావంతులు పాఠశాల యజమాన్యం కూడా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారు పై చదువులకు వెళ్లే విధంగా మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావడానికి మెరుగైన విద్యా బోధన చేస్తున్నారని పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. ఇదేవిధంగా ఈ పాఠశాలకు భవిష్యత్తులో మా ట్రస్టు యొక్క పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని పేద విద్యార్థుల అభివృద్ధి మాధ్యమని తెలిపారు. విద్యార్థులంతా మంచి విద్యాబోధన అభ్యసించి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ప్రజా సేవ చేసే రాజకీయ నాయకులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని రవి కుమార్ యాదవ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో నరేంద్ర ప్రసాద్, నవతారెడ్డి, లక్ష్మారెడ్డి, రమేష్, రాజు శెట్టి, రామచందర్, వెంకటస్వామి రెడ్డి ,రమణయ్య, శ్రీనివాస్ యాదవ్, సీతారామరాజు ,రాజేష్ సత్యనారాయణ రాజు, క్రాంతి, ప్రభాకర్, మొదలగు వారు పాల్గొన్నారు.

18 డిమాండ్లతో బీసీ రణభేరి మహాసభ

ఆర్ కృష్ణయ్య బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య 18 డిమాండ్లతో బీసీ రణభేరి మహాసభ నిర్వహించనున్నట్టు తెలిపారు.

ఈ సభకు అన్ని పార్టీల నేతలను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు.

ప్రైవేట్ రంగంలోనూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.

కేంద్రం చేపట్టబోయే జనగణనలలో కులగణన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీలకు 75 ఏళ్లకు పైగా ఈ దేశంలో అన్యాయం జరుగుతుంది బీసీల డిమాండ్లు పరిష్కరించేంతవరకు ఈ రణభేరి గ్రామ గ్రామాన కొనసాగుతూనే ఉంటది అని అన్నారు. బీసీలు బీసీ హక్కుల కోసం ఉద్యమాలలో పాల్గొని నాయకత్వాన్ని పెంపొందించుకొని ప్రజాప్రతినిధులుగా ఎదగాలని కోరారు. బీసీలకు 27% రిజర్వేషన్లు కాకుండా జనాభా ప్రాతిపదికన 50% ఇవ్వాలని అన్నారు. బీసీలంతా ఐక్యమై ఈ రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు జాతీయ బీసీ సంఘం విద్య కృష్ణ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ కృష్ణ, రాష్ట్ర బీసీ నాయకులు వేణుగోపాల్, వికారాబాద్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు యాదగిరి యాదవ్, బీసీ సంఘం నాయకులు గొర్రెల మేకల పెంపకం దారుల వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందెల కుమార్ యాదవ్, రమేష్ గౌడ్, కృష్ణ ముదిరాజ్, వడ్డే యాదయ్య, నాయి బ్రాహ్మణ సంఘం కిరణ్, రజక సంఘం అశోక్, మేదరి సంఘం వెంకట్, మైనార్టీ సంఘం ముస్తఫా, మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కుల సంఘాల రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని బిసి సమరభేరి కార్యక్రమం విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

గిరి ప్రదక్షిణకు విశేష స్పందన

తరలి వచ్చిన వేలాది భక్తులు ..

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్: ప్రతీ సంవత్సరం హిందూ జనశక్తి మాణిక్ ప్రభు సంస్థాన్ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే అనంత గిరి ప్రదక్షిణకు విశేష మైన స్పందన వచ్చింది . వేలాదిగా భక్తులు తరలి వచ్చారు . మాణిక్ ప్రభు సంస్థాన్ బాల మార్తాండ మహరాజ్ , అనంతగిరి పరిరక్షణ సమితి సబ్యులు , హిందూ జనశక్తి నాయకులతో ఈ యాత్ర ఉదయం సమయం 5: గంటలకు రాజీవ్ నగర్ లోని భవాణీ మాత ఆలయం నుండి ప్రారంభమైన గిరి ప్రదక్షిణ మేకల గండి నండి శుభం ఫంక్షన్ హాలు , గోదుమ గూడా మీదుగా జైదు పల్లి,కేరెళ్లి సత్యసాయి కేంద్రం వరకు చేరుకుంది. అక్కడి నుండి భక్తుల భజనల మధ్య బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయానికి యాత్ర చేరుకుంది. భక్తులు స్వామి వారి ఆలయంలో సామూహిక భజనలు నిర్వహించారు . అనంతరం అన్న వితరనలో పాల్గొన్నారు. అనంతరం బండ భావి హనుమాన్ ఆలయం మీదుగా అనంత పద్మనాభ స్వామి ఆలయం చేరుకుని యాత్ర ముగిసింది. ఈ గిరి ప్రదక్షిణ యాత్రకు ఎమ్మేల్యే కాలే యాదయ్య , మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, మునిసిపల్ చైర్మన్ చిగుళ్ళు పల్లి రమేష్ కుమార్ హాజరు కాగా హిందూ జన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, హిందూ జనశక్తి రంగారెడ్డి జిల్లా లీగల్ సెల్ కన్వినర్ మాధవ రెడ్డి, అనంతగిరి పరిరక్షణ సమితి సభ్యులు అమ్రాది నర్సింలు , కొత్తగడి అంజిరెడ్డి, శ్రీదర్ రెడ్డి , నరోత్తం రెడ్డి , డాక్టర్ రాజశేఖర్ , గడిగే శివరాజ్ , యాదగిరి , మోహన్ రెడ్డి , విజయ లక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

మహిళా అధ్యక్షురాలుగా మీసాల స్రవంతి నియామక పత్రం అందజేసిన దగ్గుబాటి బాబురావు

నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ, మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మీసాల స్రవంతిని హుజూర్ నగర్ నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ గా దగ్గుపాటి బాబురావు సోమవారం హుజూర్ నగర్ టౌన్ హాల్ నందు బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి,స్వర్గీయ పీవీ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి మహానేతలను స్మరించుకుంటూ హుజూర్ నగర్ మండల మహిళా అధ్యక్షురాలుగా నియామక పత్రాన్ని దగ్గుపాటి బాబురావు చేతుల మీదుగా అందుకున్నారు.

ఈ సందర్భంగా దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ ప్రతి ఎస్సీ మహిళ ఒక పూలందేవిలా పోరాడాల్సిన సమయం వచ్చిందని,నాకెందుకు,నాది కాదులే అని చేతులు ముడుచుకొని కూర్చునే సమయం కాదని, మహిళలు ఆదిపరాశక్తులుగా విరుచుకుపడాలని, సమాజంలో మహిళలు ఎదగాలని,ప్రతి ఒక్క మాల కులస్తులు మన కర్తవ్యం నిర్వర్తించాలని,పిరికి వారిలా ఉండవద్దని, గళం విప్పి పిడికిలెత్తి నిగ్గదీసి అడిగే స్థాయికి ఎదగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పెద్ద మాలలు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీ సభ్యులు,సభ్యురాళ్ళు,ఇట్టిమల్ల బెంజిమెన్,జిల్లా కో-కన్వీనర్, గొట్టిముక్కుల రాములు, లక్కమల్ల రాము,దాసరి పున్నయ్య,చప్పిడి సావిత్రి, బొల్లెద్దు అరుణ్,మాల కుటుంబ సభ్యులు శ్రీనివాసపురం గ్రామ శాఖ అధ్యక్షుడు నరసయ్య,సింగారం గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు,గొబ్బె రాము,సింగారం ప్రధాన కార్యదర్శి గ్రామం వెంకన్న, కోల్లపూడి ప్రవీణ్,ఇట్టిమల్ల వినోద్, దగ్గుపాటి పెంటయ్య,యువకులు,పెద్దలు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని తెలిపిన కలెక్టర్ ప్రతీక్ జైన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు)సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహరతి గార్లతో కలిసి స్వీకరించారు.

ప్రజావాణిలో మొత్తం (113) దరఖాస్తులు రాగా, ఇతర సమస్యలకు సంబంధించిన్న ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనను జిల్లా ప్రజలందరూ కలిసి విజయవంతం చేయాలి

హైదరాబాదులో జరిగే సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలి

వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బేగరి వెంకటేశం

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా దోమ మండల మాలమహానాడు ఆధ్వర్యంలో 01.12.2024 నా తేదీన హైదరాబాద్ లో జరిగే మాలల సింహా గర్జనకు పెద్ద ఎత్తున దోమ మండలంలోని ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని అంబేద్కర్ విగ్రహం దగ్గర వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్ దోమ మండల అధ్యక్షులు అన్నంతు ఉపాధ్యక్షులు బి. నర్సింలు ప్రధాన కార్యదర్శి పి. రాజు కోశాధికారి ఆంజనేయులు సోషల్ మీడియా ఇంచార్జి నర్సింలు నవీన్ సలహాదారులు గంగపురి శ్రీనివాస్ మహేందర్ నర్సింలు వెంకటేష్ నర్సింలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలాధారణలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వాములకు మాలధారణ గావించారు .ఈ సందర్భంగా దేవాలయ గౌరవ అధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి అధ్యక్షులు పెండెంట్ కార్ నాగేశ్వరరావు మాట్లాడుతూ దేవాలయంలో కార్తీకమాసం అత్యధికంగా మాలాధారణ భక్తులు గావిస్తున్నారని తెలిపారు. పట్టణానికి చెందిన చిలివేరు చంద్రమౌళి గురు స్వామి సతీమణి చిలివేరు ముత్తమ్మ, పెండెం కార్ జయంతి, అయ్యప్ప స్వామి మాల ధారణ గావించారని తెలిపారు. దేవరకొండ దేవాలయంలో మహిళలు సైతం మాలాధారణ గావిస్తూ భక్తిశ్రద్ధలతో అయ్యప్ప దీక్షను కొనసాగిస్తున్నారని తెలిపారు. సుదీర్ఘంగా దేవాలయంలో వందలాదిగా మాలాధారణ భావిస్తూ పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు. శ్రీ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని తెలిపారు .ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం అర్చన పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

సిపిఐ (ఎం) పార్టీ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలి

మునగాల మండలకమిటీ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 25

మునగాల:– నవంబర్ 29, 30, డిసెంబర్ 1న సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభల సందర్భంగా గాంధీ పార్క్ లో నవంబర్ 29న జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం పార్టీ మండల కమిటీసమావేశం చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి హాజరై మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర కలిగిన సూర్యాపేట గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ మారుతిస్తూ సిపిఐ (ఎం) మహాసభలు ఈనెల 29, 30, డిసెంబర్ 1 న తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగు మహాసభల సందర్భంగా 29న జరుగు బహిరంగ సభకు మండలం నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను సమీకరించి గాంధీ పార్క్ లో జరుగు బహిరంగ సభను జయప్రదం చెయ్యలని పిలుపునిచ్చారు. 3వసారి కేంద్రంలో బిజెపి చావు తప్పి కన్ను లొట్టబోయినట్లుగా అధికారంలోకి వచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలను కొనసాగిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడంలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల అసంతృప్తికి గురి కావడంతో టిఆర్ఎస్ ని ఓడించి కాంగ్రెస్ ను అధికారంలోకి తెస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒకటి రెండు తప్ప మిగతా అమలు చేయడంలో చిత్తశుద్ధి కనబడటం లేదని అన్నారు,

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల పైన సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని. ప్రజలు అత్యంత సంఖ్యలో పాల్గొని సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కోరినారు.

ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు, జిల్లాకమిటీసభ్యులు దేవర వెంకటరెడ్డి, శ్రీకాంత్ వర్మ, మండలకమిటీ సభ్యులు విజయలక్ష్మి, జ్యోతి,స్టాలిన్ రెడ్డి,వెంకటాద్రి, బచ్చలకూర స్వరాజ్యం, షేక్ సైదా, వెంకట్ కోటమ్మ, మామిడి గోపయ్య, మల్లారెడ్డి, రేఖ లింగయ్య, నందిగామ సైదులు, పిచ్చయ్య,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు

నీలగిరి వార్త /నవంబర్ 25/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములపల్లి ఆదర్శ పాఠశాలలో రాజ్యాంగం పైన జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కల్పించనున్నట్లు ప్రిన్సిపల్ దీన సుజాత తెలిపారు. ఈ సందర్భంగా దీన సుజాత మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాల తో పాటు రాజ్యాంగం పైన సంపూర్ణ అవగాహన ఉన్నట్లయితే సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని అన్నారు కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా ఎస్పై వేములపల్లి దేగల వెంకటేశ్వర్లు భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ, కస్తూరి ప్రభాకర్, జన విజ్ఞాన వేదిక నాయకులు జె కొండల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, అరుంధతి ఫౌండేషన్ చైర్మన్ అమరారపు తిరుమలేష్ తెలంగాణ సాంస్కృతిక కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు రామ కమలహాసన్ పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ దీన సుజాత తెలిపారు.

2 3 4 తేదీల్లో జరగబోయే సిపిఎం 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

పోస్టల్ ఆవిష్కరిస్తున్న సిపిఎం పార్టీ మహిళా నాయకురాళ్లు

నీలగిరి వార్త/ నవంబర్ 25 , నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

మిర్యాలగూడలో జరగబో యే సిపిఎం పార్టీ 21వ జిల్లా మహాసభలు డిసెంబర్ 2 3 4 తేదీలలో జరగబోయే మహాసభలను జయప్రదం చేయాలని పోస్టల్ ఆవిష్కరిస్తున్న సిపిఎం పార్టీ నాయకు రాళ్లు. ఈ మహాసభకు ప్రతి ఒక్కరు ఆర్థికంగా విరాళాలు ఇవ్వాలని ఈ మహాసభకు మహిళలు పార్టీ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని అన్నారు.పాదూరు గోవర్ధన, మనుల అరుణ, కంచర్ల ఊర్మిళ, కౌసల్య, పోగొట్టి పూలమ్మ, మునిసా బేగం, శీలం పద్మ, రమణ తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

నీలగిరి వార్త /నవంబర్25 నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించాలని దీనికి కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య పిలుపునిచ్చారు. డిసెంబర్ 2 3 4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య అధ్యక్షతన సోమవారం సాయంత్రం మిర్యాలగూడ లో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. ఎన్నికల ముందు పాలకులు అనేక హామీలు ఇచ్చి విస్మరిస్తున్నారని, ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతం పేరిట ప్రజల్లో విద్వేషాలు సృష్టించి ప్రజా సమస్యలు పక్కా దారి పట్టే విధంగా పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు చేపట్టాలని కోరారు. డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడ లో సిపిఎం జిల్లా మహాసభలు జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని కోరారు.డిసెంబర్ 2న మహా ప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, దబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, కూన్ రెడ్డి నాగిరెడ్డి, సయ్యద్ హషం, సిహెచ్ లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

మాల సోదరులు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడడం సరికాదు

రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలన్నదే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయం

మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు అందకనే ఎస్సీ వర్గీకరణ కోరుతున్నాము

టిఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ

నీలగిరి వార్త, సూర్యాపేట:–

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు పేద బడుగు బలహీన వర్గాలకు అందరికీ అందాలన్నదే అంబేద్కర్ ఆశయమని దానికి తూట్లు పొడిచేలా మాల సోదరులు వ్యవహరించడం సరికాదని టిఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అన్నారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన టిఎంఆర్పిఎస్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీలలో 59 ఉపకులాలు ఉంటే వారికి రిజర్వేషన్లు అందడం లేదని అందుకే వారంతా ఎస్సీ వర్గీకరణ కోరుతున్నారని అన్నారు. అసలు మాల సోదరులు ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలని, బహిరంగ చర్చకు వచ్చి సమాధానం ఇవ్వాలన్నారు. మాదిగలు ఎవరికి వ్యతిరేకం కాదని వ్యక్తిగత కక్షలతో మాల సోదరులు వ్యవహరించి ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడడం సరికాదన్నారు. ఒక కుటుంబంలో నలుగురు ఉంటే ఎలా విడిపోతారో అలాగే మాదిగలు విడిపోవాలని అనుకుంటున్నారని మాదిగలకు మాలలు ఎప్పుడు శత్రువులు కాదన్నారు. ఏ ఒక్కరి వలన ఎస్సీ వర్గీకరణ జరగడం లేదని 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎంతో మంది మాదిగ అమరవీరుల త్యాగ ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించడం జరుగుతుందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన మరుక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగడుపుల సూరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు జానయ్యలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ 30 ఏళ్ల మాదిగల పోరాటమని 25 సంవత్సరాల ఆకాంక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి వెంటనే వర్గీకరణ చేపట్టాలన్నారు. టిఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు నాయకత్వంలో తమంతా ఎస్సి వర్గీకరణ అమలు చేసేవరకు పోరాడుతామన్నారు. టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రావణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బొడ్డు సైదమ్మ, టిఎంఆర్పిఎస్ పట్టణ అధ్యక్షులు పిడమర్తి మధు, టిఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మీసాల శివరామకృష్ణ, టిఎంఆర్పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు మల్సూర్, ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షులు బొల్లె అశోక్, మండల ఉపాధ్యక్షులు సూరారపు నాగయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మీసాల గౌతం, గ్రామ శాఖ అధ్యక్షులు గంగారపు సాయి రామ్, పొడపంగి విగ్నేష్, ములకలపల్లి శ్రీను, ములకలపల్లి అంజయ్య, వేదాసు ధనమ్మ, బొడ్డు వెంకటమ్మ, యాతాకుల సంధ్య తదితరులు ఉన్నారు.

60 ఫీట్ల రోడ్డు నందు సీసీ కెమెరాలు ప్రారంభించిన జిల్లా ఎస్పి

- 60 ఫీట్ల రోడ్డు నందు విద్యార్థులకు మెరుగైన భద్రత

- నేరాల నివారణకు పోలీసుల - ప్రజల భాగస్వామ్యం ముఖ్యం.

- సీసీ కెమెరాలు సమాజంలో రక్షణగా ఉంటాయి.

- సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ జిల్లా యస్.పి.

నీలగిరి వార్త, సూర్యాపేట:–

విద్యాసంస్థల యాజమాన్యాల సహకారంతో సూర్యాపేట జిల్లా కేంద్రం 60 ఫీట్ల రోడ్డు నందు ఏర్పాటుచేసిన 30 సిసి టీవీ కెమెరాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, స్థానిక డిఎస్పి రవి, స్థానిక సీఐ రాజశేఖర్ మరియు విరాళాలు అందించిన విద్యాసంస్థల యాజమాన్యాలతో కలిసి ప్రారంభించారు. విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తున్నాయని కమ్యూనిటీ పోలీసులు కార్యక్రమం ద్వారా ప్రజలు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి పోలీసులతో భాగస్వామ్యం కావాలని కోరారు. 60 ఫీట్ల రోడ్డు లో విద్యాసంస్థలు ఎక్కువగా ఉన్నందున విద్యార్థుల రాకపోకలు ఎక్కువగా ఉన్నాయని, వేదింపులు జరగకుండా, వేగంగా వెళ్ళే వాహనాలను అరికట్టడంలో, ఆకతాయిలను అరికట్టడంలో ఈ కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు. అలాగే ఏమైనా సంఘటనలు జరిగినప్పుడు, తగాదాలు, నేరాలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు అనుమానితులను, నింధితులను గుర్తించడానికి చాలా ఉపయోగపడితాయని ఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉత్సాహంగా ఉండాలని చదువులు, క్రీడలపై దృష్టి పెట్టాలని అన్నారు. యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు, చెడు ప్రలోభాలకు దూరంగా ఉండాలని, కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈనాటి యువత, ఈనాటి విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్తని తెలిపారు. డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని చదువుపై భవిష్యత్తుపై దృష్టి పెట్టి కష్టపడి చదవాలని కోరారు. పోలీసు కళజాత బృందం సభ్యులు పాటలతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమములో సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ ఐ లు కుషలవ్, ఏడుకొండలు, వెంకట్ రెడ్డి, విరాళాలు అందించిన విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ , ఎం.ఎస్.పి. నేలమర్రి గ్రామ కమిటీల ఎన్నిక

ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా మొలుగూరి శ్రీకాంత్ మాదిగ, ఎన్నిక"

ఎం.ఎస్.పి. గ్రామశాఖ అధ్యక్షులుగా: పోకల మల్సూర్ ఎన్నిక"

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 25

మునగాల:మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాలమేరకు తెలంగాణరాష్ట్రంలో ఉండబడినటువంటి అన్ని గ్రామాలలో నూతనగ్రామకమిటీలు వేయడం జరుగుతుంది.ఈగ్రామ కమిటీలు భాగంగా మునగాల మండలపరిధిలోని నేలమర్రి గ్రామంలో, ఎం.ఎస్.పి. ఎమ్మార్పీఎస్ గ్రామకమిటీలను వేయడం జరిగింది, ఈగ్రామకమిటీ మండల ఇంచార్జ్ లంజపల్లి శ్రీను మాదిగ,ఆధ్వర్యంలో,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్యమాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట నాగరాజు,మాదిగసమక్షంలో,గ్రామ కమిటీలను నిర్వహించుకోవడం జరిగింది, ఈగ్రామకమిటీలకు ముఖ్యఅతిథిగా ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజుమాదిగ,లు హాజరై వారు మాట్లాడుతూ, 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మంద కృష్ణ మాదిగ, అలుపెరగనిపోరాటంచేసి మాదిగల సుదీర్ఘ కలయినటువంటి ఏబిసిడి వర్గీకరణను సాధించడంలో దేశంలోఅత్యున్నత న్యాయస్థానంఅయినటువంటి సుప్రీం కోర్టు ద్వారావర్గీకరణ చేసుకునేటటువంటి అధికారాలు రాష్ట్రాలకు ఉన్నట్లుగాతీర్మానం తీసుకురావడం జరిగింది. ఇలాంటి తీర్మానాన్ని తెలంగాణరాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఇట్టితీర్మానాన్ని స్వాగతిస్తున్నామని వచ్చే నోటిఫికేషన్లు అన్నిటిలో ఇచ్చినటువంటి నోటిఫికేషన్ లలో వర్గీకరణను అమలు చేసే దిశగా మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్రంలో చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడినట్లుగా రాష్ట్ర ప్రజలంతా గమనించారు ఇప్పుడు మాట తప్పినటువంటి సర్కారు నేడు నోటిఫికేషన్లను నింపుకుంటూ కొత్త నోటిఫికేషన్ ఇస్తూ వర్గీకరణ అమలు చేయకుండా పోతున్నటువంటి ధోరణి ఖండిస్తూ ముందు రోజుల్లో ఈ తెలంగాణ రాష్ట్రంలో పెద్దఎత్తునఉద్యమాలు చేపట్టే దిశగా మాదిగ జాతిసన్నద్ధం కావాల్సి ఉన్నది కాబట్టి ప్రతిఒక్క మాదిగ మాదిగ ఉపకులాలకు చెందినటువంటి వారంతా ఏకధాటిగా ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిస్తూ కృష్ణ మాదిగ,ఆదేశాల మేరకుఈకమిటీ పనిచేయాలని వారుమాట్లాడారు, దీనిలోభాగంగా ఎమ్మార్పీఎస్%డ% ఎం.ఎస్.పి. నూతనగ్రామశాఖ అధ్యక్షులుగా:మొలుగూరి శ్రీకాంత్ మాదిగ,ఉపాధ్యక్షులుగా: కొలిక పంగు శ్రీను, గ్రామశాఖప్రధాన కార్యదర్శిగా:బచ్చలకూరి హరీష్, గ్రామ శాఖకార్యదర్శిగా: బచ్చలకూరి హరీష్ (పెద్ద), కోశాధికారిగా: పిడమర్తి తరుణ్, ఎం.ఎస్.పి.గ్రామశాఖ అధ్యక్షులుగా:పోకలమల్సూర్, ప్రధానకార్యదర్శిగా: బచ్చలకూరి కిరణ్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలనాయకులు బచ్చలకూరి సికిందర్, రమేష్, విహెచ్పిఎస్ నాయకులు బచ్చలకూరి గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత దేవాలయానికి నూతన ప్రధాన ద్వారం (దర్వాజా)ఏర్పాటు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలోని శ్రీ శ్రీ దుర్గా మాత దేవాలయానికి ప్రధాన ద్వారం దర్వాజా పూజా కార్యక్రమాలను దేవాలయంలో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దర్వాజా దాత మునగపాటి శ్రీనివాసులు నాగమణి కుటుంబ సభ్యులు అందించగా దేవాలయ కమిటీ అధ్యక్షులు వనం జగదీశ్వర్ గాజుల ఆంజనేయులు కౌన్సిలర్స్ పులిజాల లక్ష్మీ శ్రీనివాస్ గాజుల మురళి లతోపాటు ముసిని అంజన్ మాకం చంద్రమౌళి, గాజుల వినయ్ లో పాల్గొని దర్వాజను ఎత్తారు. సందర్భంగా దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం కార్తీక దీపోత్సవాన్ని రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మద్దెలి మల్లికార్జున స్వామి రవి శర్మ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

నీలగిరి వార్త పాలకీడు

పాలకవీడు మండలం బెట్టే తండా గ్రామంలో ఇరువురు లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు.ధీరావత్ శారద, మాలోత్ బుల్లి లకు ఒక్కొక్కరికి రూ 1,0016.00 విలువ గల చెక్కులు మంజూరు కాగా పాలకవీడు మండల తహసిల్దార్ కమలాకర్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మాలోతు మోతిలాల్ నాయక్ లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శివకృష్ణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేష్ మరియు శ్రీను కిషన్ వినోద్ అశోక్ నాగేశ్వరావు సురేష్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం

దేవరకొండ నీలగిరి వార్త

గ్రామీణ ప్రాంతాల పేదలకు వైద్యం అందించడంలో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అనిర్వచనీయమైన వని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దిండి మండల కేంద్రంలో రఘురామ జనరల్ క్లినిక్ వద్ద ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. వివిధ జబ్బులకు సంబంధించిన 300 మంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజానికి లయన్స్ క్లబ్ లాంటి సంస్థలు ఎంతో అవసరమని తెలిపారు. దిండి మండలానికి చెందిన కీర్తిశేషులు రత్నమ్మ కీర్తిశేషులు జనార్దన్ రెడ్డి తూము వసుమతి ఆర్థిక సాయంతో మందులు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ సెక్రటరీ సముద్రాల ప్రభాకర్,

ఎంజేఫ్ గాజుల రాజేష్, వనం శ్రీనివాస్, తిప్పర్తి రుక్మా రెడ్డి, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్,లకు మారపు మల్లయ్య డాక్టర్ రఘురాం నాయక్ డాక్టర్ సుధీర్ కుమార్, రఘు నాయక్ నారాయణ సింగ్, హరి కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

షీ టీమ్స్ పై అవగాహన కార్యక్రమం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రామారెడ్డి మండలంలో మద్దికుంట గ్రామంలో సోమవారం నాడు జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ నందు కళాబృందం ప్రోగ్రాం నిర్వహించనైనది. ఈ కార్యక్రమములో షీ టీం, సైబర్ క్రైమ్, ఏ హెచ్ టి యు గురించి అవగాహన కల్పించనైనది. షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి వినియోగించుకోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితులలో టోల్ ఫ్రీ నంబర్స్ 100, 108, 1930, 181 ల విలువలు తెలుపనైనది. ప్రతి మహిళ ఫోన్ నందు టి- సేఫ్ ఆప్ డౌన్లోడ్ చేసుకోవాలి ఇది మహిళలకు చాలా అత్యవసర మైనది అని తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పి.ఎస్. సిబ్బంది, ఏఎస్ఐ రవీందర్, చందు మరియు కళాబృందం సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

29న జిల్లా గ్రంథాలయ సంస్థ సమావేశం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం ఈనెల 29న నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని తెలిపారు. 2024-25 బడ్జెట్ ఆమోదం, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ తదితర అంశాలపై చర్చిస్తామని చెప్పారు. ఈ సమావేశానికి అధికారులు, సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

కుమార్తెతో కలిసి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న తండ్రి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :

తన కూతురు బ్రెయిన్ ట్యూమర్ తో వ్యాధితో బాధపడుతుండగా తండ్రి మానసిక వేదనకు గురై తన కూతురితో సహా చెరువులో దూకి తండ్రి ఆత్మహత్య తీసుకున్న ఘటన నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే నిజామాబాద్ జిల్లా న్యాయకల్ గ్రామం చెందిన క్రాంతి కుమార్ కూతురు బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతుంది. ఆమె బాధ చూడలేక మానసిక వేదనకు గురై సోమవారం స్థానిక కూతురుతో సహా తండ్రి క్రాంతి కుమార్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లాలో విషాదాన్ని నింపింది.

కామారెడ్డి జిల్లా కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలి

- ఎమ్మెల్యే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి..
- విద్యార్థి సంఘాల డిమాండ్.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం నాడు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో విద్యా రంగంలో మండలానికి ఒక మోడల్ స్కూల్ ని తమ సొంత డబ్బులతో నిర్మిస్తామని చెప్పి గెలిచి సంవత్సరం దగ్గర పడుతున్న కానీ విద్యారంగానికి ఇచ్చిన హామీలను మర్చిపోయారని అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయడానికి అనేక రకాల సౌకర్యాలు ఉన్న ప్రజా ప్రతినిది ఎమ్మెల్యే చొరవ చూపకపోవడం తమ నిర్లక్ష్యానికి దోహదపడుతుందని అన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే తమ మేనిఫెస్టోలో చెప్పిన 150 కోట్ల తో ఇచ్చిన హామీలను అమలు చేసి ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చాలని డిమాండ్ చేస్తున్నాం. భవిష్యత్ కార్యాచరణ కొరకు ఈ నెల 27 తేదీన బుదవారం రోజున స్థానిక జిల్లా కేంద్రంలో కామారెడ్డి ఎడ్యుకేషన్ అభివృద్ధికై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగుతుంది అని తెలపడం జరిగింది. కావున రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు హాజరై అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాము..

ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి వియం. విఠల్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబల లక్ష్మణ్ , ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరెని సందీప్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదం అరుణ్ కుమార్ ,జివిఎస్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో రక్తాన్ని అందజేసిన డాక్టర్ ఆర్తి

మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఆదర్శం.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో లక్ష్మీ (65) వృద్ధురాలికి ఆపరేషన్ నిమిత్తమై ఒనెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ ఆర్తి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి 9వ సారి ఓ నెగటివ్ రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలిచిన డాక్టర్ ఆర్తి కి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియ జేశారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని,రక్తదానం చేయడం వలన గుండె సంబంధిత, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయని అన్నారు.

ప్రజల సమస్యలపై ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రజల సమస్యలపై ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు ప్రజావాణి లో 70 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఆయా దరఖాస్తుల పై ఆయా శాఖాధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే పనులు పూర్తిచేయాలని, పూర్తి చేసిన డేటాను ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఎలాంటి తప్పులు జరుగకుండా ఎన్యుమరెటరు సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్ లో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం, వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న ఫలహారం, భోజనం, సౌకర్యాలను అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులను ప్రతీ ఒక వసతి గృహానికి ఇన్చార్జి నియమించడం జరిగిందని తెలిపారు. ఆయా అధికారులు వారికి కేటాయించిన వసతి గృహానికి వెళ్లి విద్యార్థులకు అందిస్తున్న వాటిని పరిశీలించాలని తెలిపారు. వారి పర్యటనకు సంబంధించిన వివరాలు, ఫోటోలు గ్రూప్ లో పోస్ట్ చేయాలని తెలిపారు.

ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. సోమవారం రాత్రి బిక్నూర్ మండలం జంగంపల్లి గ్రామంలోని మహాత్మా జ్యోతి ఫూలే రెసిడెన్షియల్ హాస్టల్ ను ఆయన పరిశీలించారు. వసతి గృహంలో నివసించే విద్యార్థిను లకు వసతి సౌకర్యాలు కల్పించాలని, శుచి కరమైన, రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. విద్యార్థుల చదువు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. స్టోర్ రూం లోని బియ్యం, ఇతర సరుకులను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విమల, తహసీల్దార్ , తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశం

- పెండింగ్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి డిఎస్పి, సిఐలను, ఎస్ఐలను అడిగి కేసు ఫైల్స్ ను పరిశీలించడం జరిగినది
- ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి.
- ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు,సిబ్బంది పని చేయాలి.
- హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలి.
- సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ మరింతగా పెంచాలి
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీమతి సింధుశర్మ ఐపిఎస్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా ఎస్పీ శ్రీమతి సింధుశర్మ ఐపిఎస్ సోమవారం రోజున జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ గారు మాట్లాడుతూ.. పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్) లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. ఫంక్షనల్ వర్టికల్స్ అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక, పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. విధులలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని గుర్తించి వారికి ఎస్పీ అవార్డులు అందజేయడం జరిగింది. వారిలో 1. ఎన్. శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిసిఎస్, 2. కే.చంద్రశేఖర్ రెడ్డి కామారెడ్డి ఎస్ హెచ్ ఓ, 3. ఏ. తిరుపయ్య టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్. 4. సంపత్ కుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భిక్నూర్, 5. పుష్పరాజ్ యస్ఐ రాజంపేట, 6. సాయికుమార్ యస్ఐ భిక్నూర్ , 7. సుధాకర్ యస్ఐ నిజాంసాగర్ 8. శ్రీనివాస్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్, 9. సదయ్య, శ్రీనివాస్, రాములు, రాజ గౌడ్, శ్రావణ్, నరేష్, రవి, స్వామి, శ్యామ్, ఎస్ కె వసి, ఇద్రీస్, శంకర్, దిలీప్ కుమార్, అబ్దుల్ హైమద్, ఎండి నదీమ్ కానిస్టేబుళ్లు మరియు గోవింద్ హెూంగార్డ్ ప్రశ%శీ%షాపత్రాలను అందజేస్తూ అభినందించడం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే.నరసింహారెడ్డి, డీఎస్పీలు నాగేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీనివాసులు, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మురళి, సీఐ లు మరియు ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి వార్త

నాగిరెడ్డిపేట్ జోగ్గారి స్వరూప రవికుమార్ గార్ల కుమార్తె మరియు %జుఇ వీవశీ% పోచయ్య సార్ గార్ల మనవరాలు వివాహ వేడుకలొ పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ గారు మండల కోఆర్డినేటర్ సభ్యులు నరసింహారెడ్డి గ్రామ అధ్యక్షుడు బాయమ్మోల్లా సాయ గౌడ్ మరియు నాయకులు బుర్రి కిష్టయ్య గోన్లె సాయికుమార్ జక్కుల బాలరాజు జక్కుల విజయ్ బోయిని హనుమాన్లు ఎండ్ మసీయుద్దిన్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

నిరసన కార్యక్రమం: ఎఐటియూసి కడారి రాములు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలో మహంకాళి చౌరస్తా బ్రిడ్జి వద్ద 26వ జరుగుతున్న దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలు రైతు కార్మిక వ్యతిరేక చట్టాల పైన కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం పై నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని మంగళవారం ఉదయం 10 గంటలకు సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కడారి రాములు జెవన్టి యాక్షన్ కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయాలని రాష్ట్ర కేంద్ర పిలుపుమేరకు అందరూ కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రూరల్ మండల కార్యదర్శి శ్రీరాముల నరసయ్య పోరా క్రాంతి శ్రీను గుమ్మ లక్ష్మణ్ పర్యపెల్లి రాజు కొరియర్ దుర్గయ్య లంగన్ మల్లేశం పెంట మల్లయ్య తదితర ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

తిరుమలలో దర్శనం చేసుకున్న మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ తిరుమల దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి దైవ దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు, కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని,దేవుని మొక్కు తీర్చుకున్నారు.

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ సభ్యులకు సన్మానం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ సభ్యులగా నియామకమైన సందర్భంగా ఎస్ఐ మార్కెట్ చైర్మన్ రోండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ సభ్యులను ఆత్మీయంగా సన్మానించిన వేములవాడ పట్టణంలోని 21వ వార్డ్ ఇన్చార్జి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయిల్కార్ మస్తాన్ కాంగ్రెస్ నాయకులు పులి రాంబాబు గౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇళ్లల్లో చోరీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీలో తాళం వేసి రెండు ఇళ్లల్లో చోరీ జరిగింది. కాలనీలో నివాసం ఉండే నర్సయ్య, రాజు అనే ఇద్దరు తమ ఇళ్లకు తాళం వేసి వేరే ఊరికి వెళ్లారు. ఇంటి తాళాలను దుండగులు పగులగొట్టి తులంన్నర బంగారు ఆభరణాలు, 22 తులాల వెండి పట్టీలు, రూ.30 వేల నగదును ఎత్తుకెళ్లారు. బాధితులు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

మహిళ హత్య కేసులో ముగ్గురి అరెస్ట్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

భిక్కనూరు మండలం కంచర్ల శివారులో ఈనెల 20న మహిళ హత్య కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్ రావు తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ.. కంచర్ల గ్రామంలో వ్యవసాయ భూమిలో పనిచేస్తున్న మహిళ బల్లెముల సుగుణ తలపై కొట్టి హత్య చేసి, 3 తులాల బంగారు ఆభరణాన్ని దొంగిలించిన కేసులో అల్లెపు మల్లయ్య అనే నిందితుడు ఆత్మహత్య చేసుకోగా.. మిగితా నిందితులు నవీన్, ప్రసాద్, సాలవ్వ లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులు బీబీపేట్ మండలం యాడారం గ్రామానికి చెందిన వారన్నారు. నిందితుల వద్ద నుండి మూడు తులాల బంగారు ఆభరణంతో పాటు బైక్ ను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

కామారెడ్డి మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్‌గా శ్రీహరి రాజు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ గా ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా పని చేసిన సుజాత ఈనెల 1న పాల్వంచ మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. దీంతో కామారెడ్డి ఇన్చార్జి కమిషనర్ గా టీపీవో గిరిధర్‌కు బాధ్యతలు అప్పగించిన మూడు నాలుగు రోజుల వ్యవధిలోనే మళ్లీ ఎం.ఈ. వేణుగోపాల్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. తిరిగి మళ్లీ కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన తుడుందెబ్బ నాయకులు

నీలగిరివార్త నవంబర్ 25

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు మండలంలోని సుదిమల్ల, హన్మంతులపాడు గ్రామంలో ఈ రోజు ఇల్లందు మాజీ మ్మెల్యే ఊకే అబ్బయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘననివాళులు అర్పించిన ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు మండలం నాయకులు అనంతరం ముక్తి రాజు కోడెం వెంకటేశ్వర్లు రాష్ట్ర కన్వీనర్ లు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలో 1983 లోనే తొలితరం ఎంఎల్ఏ గా ఎన్నికై అసెంబ్లీ లో అడుగుపెట్టిన ఆదివాసీ ముద్దుబిడ్డ ఊకే అబ్బయ్య అని కొనియాడారు వారు మూడు దఫాలుగా ఎంఎల్ఏ గా ఎన్నికైన బూర్గంపాడు, ఇల్లందు నియోజకవర్గాల్లో ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తూ వారి అభివృద్ధికి కట్టుబడి పనిచేశారని గుర్తుచేశారు. వారి హయాంలో ఆదివాసీ గూడెలు ఎంతో అభివృద్ధికి నోచుకున్నాయని ఈ రోజు రోడ్డు, మౌలిక విద్య, వైద్యం అభివృద్ధికి వారి ముందుచూపు ప్రణాళికలు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు 1982-83 లో సుదిమల్ల సర్పంచ్ గా మొదలైన వారి రాజకీయ ప్రస్థానం 1983 బూర్గంపాడు 1994 2009 లో ఇల్లందు ఎంఎల్ఏ గా కొనసాగిందని పేర్కొన్నారు .పొడెం రామూర్తి, రాష్ట్ర కన్వీనర్ మోకాళ్ళ సతీష్ జిల్లా కన్వీనర్ పొడుగు హరీష్ జిల్లా కన్వీనర్ తాటి మధు తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుమ్మడి రామ్ కుమార్ తుడుందెబ్బ ఇల్లందు మండల అధ్యక్షులు తదితరులు హాజరయ్యారు.

రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలను తనిఖీలు చేసిన జిల్లా స్పెషల్ ఆఫీసర్ : నవీన్ బాబు

నీలగిరివార్త కారేపల్లి ప్రతినిధి సుమంత్

కారేపల్లి మండలం రేలకాయలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నంత పాఠశాలను సోమవారం నాడు ఎస్సీ కార్పొరేషన్ ఖమ్మం జిల్లా స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు సాధర్శించారు పాఠశాల ఆవరణంలో కిచెన్ రూమ్ వాస్ ఏరియా తనిఖీలు చేసి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం పై శ్రద్ధ వహించండి

బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే.

బల్దియా ప్రధాన కార్యాలయంలో గ్రీవెన్స్‌ప్రజావాణి కార్యక్రమం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజా సమస్యల పరిష్కారం పై శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సంబంధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి నగర పర్యటన సందర్భం గా అధికారులు చిత్తశుద్ధి తో విధులు నిర్వహించి విజయవంతం చేశారని అభినందించారు. సర్వేకు సంబంధించిన సమాచార నమోదుకు ఆపరేటర్‌లను అందుబాటులో ఉండేలా చూడాలని అదనపు కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా. ఇంజనీరింగ్. 21, హెల్త్ సానిటేషన్. 12,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ). 09,టౌన్ ప్లానింగ్. 42, మంచినీటి సరఫరా. 03,హార్టికల్చర్.. 0,మొత్తం = 88 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా. రాజా రెడ్డి, హెచ్ ఓ రమేష్, బయలజిస్ట్ మాధవ రెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సెక్రటరీ అలివేలు, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డా.రాజేష్ ,పాల్గొన్నారు .

జిల్లాకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్ అధికారులు

వారితో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సంక్షేమ, అభివృద్ధి పథకాలు సమర్ధవంతంగా అమలు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాహాతెలిపారు. వివిధ పథకాల అధ్యయనం తో పాటు చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రాశస్త్యం కలిగిన వరంగల్ నగరం, నర్సంపేట ఇకో టూరిజం సందర్శించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్ కు చెందిన 8 మంది డి స్థాయి అధికారుల బృందం శిక్షణ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలో ప్రజల సామాజిక, ఆర్థిక అంశాల అధ్యయన నిమిత్తం జిల్లాకు రాగా, సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ వారితో ముఖాముఖి మాట్లాడారు. వరంగల్ జిల్లాలో వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళ శిశు సంక్షేమం, మిషన్ భగీరథ తదితర శాఖలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు. డిసెంబర్ 3వ తేదీ వరకు జిల్లాలో పర్యటన కాగా కేంద్ర ప్రభుత్వ డి లెవల్ అధికారుల బృందం నవంబర్ 24 నుండి డిసెంబర్ 6వ తేదీ వరకు హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ నిమిత్తం రాగా, వరంగల్ జిల్లా లో ప్రజల జీవన పరిస్థితుల అధ్యయనం నిమిత్తం ఈనెల 25 నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామాలలో పర్యటించనున్నారు. నర్సంపేట, వర్ధన్నపేట మండలాల్లోని లక్నేపల్లి, మాగ్దూమ్పూర్, గ్రామాల్లో, మ్యూనిసిపాలిటీలలో పర్యటించి అక్కడి ప్రజల జీవన పరిస్థితులు, సామాజిక, ఆర్థిక అంశాలపై అధ్యయనంతో పాటు అక్కడే బస చేయనున్నారు. కాగా ఈ బృందానికి నోడల్ అధికారిగా డిఆర్డిఓ కౌసల్యాదేవి వ్యవహరించనున్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మిషన్ భగీరథ ఈఈ వెంకటరమణ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా శిక్షణ కేంద్రం ప్రాంతీయ మేనేజర్‌కుమారస్వామి హాజరయ్యారు.

51 సంవత్సరాలుగా సిపిఐతో గోర్కి అనుబంధం

సిపిఐ గోర్కి ఆసుపత్రి శాఖ పునరుద్ధరణ

సభ్యత్వాన్ని పునరుద్ధరించుకున్న డాక్టర్ వై. ప్రసాద్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 26:

ఖమ్మంజిల్లాలో తొలుత కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా మారిన అతి కొద్ది మందిలో పారుపల్లి రామయ్య ఒకరు. బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన పారుపల్లి రామయ్య, సర్వదేవభట్ల రామనాథం, రావెళ్ల జానకిరామయ్య తదితరులతో కలిసి తొలి -దశలోనే కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా చేరారు. తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగా జీవించడమే గాక చుట్టు పక్కల గ్రామాల్లో బలమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి కృషి చేశారు. ఆయన వారసుడే డాక్టర్ పారుపల్లి గోర్కి. వైద్య వృత్తిలో ఉన్న గోర్కి 1971లో భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా చేరారు. అప్పటి నుండి ప్రతి ఏడాది సభ్యత్వాన్ని పునరుద్ధరించుకుంటూ కమ్యూనిస్టు ఉద్యమానికి బాసటగా నిలిచారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత వేళ సోమవారం సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ నుంచి పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఎప్పటి నుంచో ఉన్న గోర్కి ఆసుపత్రి శాఖను పునరుద్ధరించారు. శాఖ సభ్యులందరూ భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమానికి దన్నుగా నిలుస్తున్న డాక్టర్ గోర్కిలాంటి వారి మద్దతు పార్టీ బలోపేతానికి ఆవశ్యమన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గోర్కి సహా సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.

ఖమ్మంనగరానికి చెందిన ప్రముఖ వైద్యులు, భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు డాక్టర్ వై. ప్రసాద్ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సోమవారం పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. వై. ప్రసాద్ తండ్రి యరమల వెంకటనర్సయ్య సాయుధ తెలంగాణ పోరాట యోధుడు, భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన బహుముఖ పోరాటాలు నిర్వహించిన నాయకుడు, ఆయన వారసుడిగా విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమంలో పని చేసిన డాక్టర్ వై. ప్రసాద్ కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, ప్రజా సంఘాల బాధ్యులు మద్దోజు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఊపందుకున్న వర్గపోరు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా కాంగ్రెస్‌లో వర్గపోరు తారాస్థాయికి చేరింది. జిల్లాలో మొత్తం నాలుగు నియోజక వర్గాలు ఉండగా.. ముగ్గురు ఎమ్మెల్యేలు ఆ పార్టీ నుంచి గెలిచిన వారే ఉన్నారు. ఆ మూడు చోట్ల కూడా ఎమ్మెల్యేలు, సీనియర్ నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత వివాదాలు నెలకొన్నాయి. అతిత్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిపేందుకు కసరత్తు చేస్తుండగా.. తాజా పరిణామాలు అధికార పార్టీ శ్రేణులను కలవరపెడుతున్నాయి.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో..

తాజాగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, సుభాష్ రెడ్డి మధ్య వివాదం మరోసారి బయటపడింది. ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజక వర్గంలోని పార్టీ నాయకులను పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడతో వ్యవహరిస్తున్నారని సుభాష్ రెడ్డి ఆరోపించారు. ఆ వెంటనే సుభాష్ రెడ్డికి పార్టీ క్రమశిక్షణ కింద నోటీసులు జారీ చేశారు. దీంతో సుభాష్ రెడ్డి వర్గీయులు ఏకంగా పీసీసీ చీఫ్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ పార్టీలో ఉన్నవారికి కాకుండా.. ఇతర పార్టీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని, ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నా.. కనీసం ఖండించడం లేదని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం తీవ్ర చర్చకు దారితీసింది.

బాన్సువాడలోనూ..

బాన్సువాడలో నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్ ఛార్జి ఏనుగు రవీందర్ రెడ్డి.. మధ్య వివాదం తారస్థాయికి చేరింది. ఇప్పటికే ఇరువురు నేతలు పలుమార్లు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. ఇటీవల బీర్కూర్ మార్కెట్ కమిటీ పదవిని పోచారం వర్గీయులకు ఇవ్వడంతో.. వివాదం మరింత ముదిరింది. ఈ విషయమై ఆగ్రహించిన ఏనుగు రవీందర్ రెడ్డి వర్గీయులు బీర్కూర్‌లో ఆందోళన చేపట్టారు. సదరు మార్కెట్ కమిటీ పదవి రద్దు చేయమని అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు.

ఏకంగా గాంధీ భవన్ వద్దే ధర్నా..

జుక్కల్ నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుపై సొంత పార్టీలో వ్యతిరేకత ఏర్పడింది. తాజాగా పలువురు స్థానిక నేతలు ఏకంగా గాంధీ భవన్ వద్ద ఖైరాయించి నిరసన తెలపడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారితీసింది. నియోజకవర్గం లోని సీనియర్లను కాంతారావు పట్టించుకోవడం లేదని అధిస్ఠానానికి ఫిర్యాదు చేశారు.

స్థానిక ఎన్నికల వేళ ..

అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిపేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో నియోజక వర్గాల వారీగా పార్టీని బలోపేతం చేయాల్సిన ఎమ్మెల్యేలు.. సొంత పార్టీలోనే వ్యతిరేకతను కొని తెచ్చుకోవడం చర్చనీయాంశంగా మారింది. మూడు నియోజకవర్గాల నుంచి అధిష్ఠానానికి ఫిర్యాదు వెళ్లినప్పటికీ.. ఇప్పటి వరకు ఎలాంటి దిద్దుబాటు చర్యలు చేపట్టలేదు. జిల్లా పార్టీలోనూ డీసీసీతో పాటు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు 'ఎవరికి వారే.. యమునా తీరే' అన్నట్లుగా వ్యవహరించడంతో.. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీకి తీవ్రనష్టం జరిగే అవకాశం లేకపోలేదని రాజకీయంగా చర్చ జరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా పలువురు ఇతర పార్టీల నేతలు అధికార కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నప్పటికీ.. వరుస వివాదాల కారణంగా వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది.

42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గోవాలో జరిగిన కరాటే జాతీయ టోర్నమెంట్లో మన రంగశాయిపేటకు చెందిన ఇద్దరు విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించడం అభినందనీయమని 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. ఈ నవంబర్ నెల 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు గోవాలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్లో రంగశాయిపేట లోని పరమేశ్వర కరాటే అకాడమీకి చెందిన తండ విన్స్రిత, తాటికొండ సంజయ్ సచిన్ అనే ఇద్దరు కరాటే విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించినందున సోమవారం రోజున 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ఆ పిల్లల ఇద్దరినీ శాలువాలతో సత్కరించి అభినందించినార. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు సెల్ఫ్ డిఫెన్స్ కు కరాటే విద్య ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రంగశాయిపేట ప్రాంతంలో పాఠశాల స్థాయి కరాటే విద్యార్థులు చాలామంది శిక్షణ పొందుతున్నారని వారిని వివిధ టోర్నమెంట్లలో పాల్గొనే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కరాటే శిక్షకులు ప్రోత్సహించాలని కోరారు. ఇటీవల గోవాలో జరిగిన జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్లో 5 నుండి 13 సం.ల బాలికల ఏజ్ గ్రూపు బ్లాక్ బెల్ట్ విభాగంలో తండ విన్స్రీత గోల్డ్ మెడల్ ను సాధించిందని, బాలుర గ్రీన్ బెల్ట్ విభాగంలో తాటికొండ సంజయ్ సచిన్ గోల్డ్ మెడల్ ను సాధించారని గుండు చందన పూర్ణచందర్ తెలిపారు. గోల్డ్ మెడల్స్ సాధించిన ఇద్దరు విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, వీరికి కరాటేలో శిక్షణను ఇచ్చిన కోచ్ లు కరాటే మాస్టర్ తూమల పరమేశ్వర్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ చీకటి చిన్న సమ్మయ్య కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

ఖమ్మం నియోజకవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 26:

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి పీఏ రాఘవరావు తండ్రి రంగారావు దశదిన కర్మ గోపాలపురంలో జరగ్గా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని కొత్తగూడెంలో జరిగిన ఓ వివాహ వేడుకకు, గొల్లగూడెం రోడ్డులో జరిగిన అన్నప్రాసన కార్యక్రమానికి, బృందావనం గార్డెన్‌లో జరిగిన ఓ పుట్టిన రోజు వేడుకలో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. వారిని ఆశీర్వదించారు.

చిన్నారిని ఆశీర్వదించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం వరంగల్ లేబర్ కాలనీలోని ఎర్ర మధు కూతురు నిత్య మధు నూతన వస్త్ర అలంకరణలో పాల్గొని భవిష్యత్తులో ఉన్నత విలువలతో కూడిన జీవితాన్ని అవరోధించి ఉన్నత చదువులు అభ్యసించాలని తల్లిదండ్రుల గౌరవాన్ని నిలబెట్టాలని ఆశీర్వదించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

ఢిల్లీలో జరిగే 16వ ఆర్థిక సంఘం సమావేశానికి మేయర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నేడు ఢిల్లీలో జరగనున్న 16వ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరు కావాలని 16వ ఆర్థిక సంఘం ఆహ్వానం అందిన క్రమంలో నగర మేయర్ గుండు సుధా రాణి సోమవారం నగరం నుండి ఢిల్లీ కి బయలుదేరి వెళ్లారు. నేడు ఢిల్లీలో 16 వ ఫైనాన్స్ కమిషన్ 10 లక్షల కంటే తక్కువ జనాభా గల నగరాల కేటగిరీకి చెందిన నగరాల జాబితాలో నగరం నుండి మేయర్ ప్రాతినిధ్యం వహించనున్నారు ఈ సందర్భంగా నగరంలో వివిధ పథకాల కింద చేపట్టబడి కొనసాగుతున్న అభివృద్ధి పనుల స్థితి గతులు, పురోగతిని మేయర్ వివరించడం తో పాటు నగరాభివృద్ధి కి అవసరమైన నిధుల గురించి మేయర్ ఆర్థిక సంఘానికి నివేదించనున్నారు.